



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States





సంపుటి : 23 | సంచిక : 278 | ది. 12-1-2025 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# గ్రామ, వార్డు సచివాలయాల్లో రేషనలైజేషన్

- మూడు కేటగిరీలుగా సచివాలయాల విభజన
- కనీసం 2500 మందికి ఒక గ్రామ, వార్డు సచివాలయం
- మల్టీపర్పస్ ఫంక్షనరీస్, టెక్నికల్ ఫంక్షనరీలుగా ఉద్యోగులు
- గ్రామాల్లో టెక్నాలజీ ప్రమోషన్‌కు ఆస్పిరేషనల్ సెక్రటరీలు
- కొత్త ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- తన ఫోటో లేకుండా సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆదేశం



**అమరావతి,జనవరి 11 (వార్తాప్రభ) :** గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల రేషనలైజేషన్ ద్వారా వారి నుంచి మంచి సేవలు పొందేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. కొన్ని చోట్ల ఎక్కువగా, కొన్ని చోట్ల తక్కువగా గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఉన్నారు. రేషనలైజేషన్ ద్వారా వీటిని సరిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. రాష్ట్రంలో ప్రస్తుతం 11,162 గ్రామ సచివాలయాలు, 3,842 వార్డు సచివాలయాలు ఉన్నాయి. వీటిలో 1,27,175 మంది పనిచేస్తున్నారు. ప్రతి సచివాలయంలో 10 మంది ఉద్యోగులు ఉండేలా ఈ విభాగాన్ని డిజైన్ చేయగా... చాలా ప్రాంతాల్లో తక్కువ మంది సిబ్బందితో కార్యకలాపాలు నడిపిస్తున్నారు. కొన్నిచోట్ల 4 నుంచి ఆరుగురితో సచివాలయాలు పనిచేస్తున్నాయి. రేషనలైజేషన్‌లో భాగంగా మల్టీపర్పస్ ఫంక్షనరీస్, టెక్నికల్ ఫంక్షనరీస్‌గా వీరిని విభజించాలనేది ప్రతిపాదన. మల్టీపర్పస్ ఫంక్షనరీస్ విభాగంలోకి విలేజ్ సెక్రటేరియట్ పరిధిలోని పంచాయతీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, గ్రామ మహిళా పోలీస్ వస్తారు. అలాగే వార్డు సెక్రటేరియట్‌లో వార్డు అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ, వార్డు ఎడ్యుకేషన్ అండ్ డాటా ప్రాసెసింగ్ సెక్రటరీ, వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరీ, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి వస్తారు. టెక్నికల్ ఫంక్షనరీస్ విభాగంలోకి గ్రామ సచివాలయం పరిధిలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, ఎఎన్ఎం, సర్వే అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, అగ్రికల్చర్ సెక్రటరీ, వెటర్నరీ సెక్రటరీ, ఎనర్జీ అసిస్టెంట్ ఉంటారు. టెక్నికల్ ఫంక్షనరీస్ విభాగంలో వార్డు సచివాలయంలో వార్డు రెవెన్యూ సెక్రటరీ, వార్డు హెల్త్ సెక్రటరీ, వార్డు ప్లానింగ్ సెక్రటరీ, వార్డు ఎమినిటీస్ సెక్రటరీ, వార్డ్ శానిటేషన్ సెక్రటరీ, వార్డు ఎనర్జీ సెక్రటరీ వస్తారు. 2500 మంది లోపు జనాభాకు ఇద్దరు మల్టీపర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఆరుగురు ఉంటారు. 2500 నుంచి 3500 మంది జనాభాకు ముగ్గురు మల్టీ పర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఏడుగురు ఉంటారు. 3501 నుంచి ఆపై జనాభాకు నలుగురు మల్టీ పర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఎనిమిది మంది ఉంటారు. ఈ విధంగా రేషనలైజేషన్ చేస్తే 2500లోపు జనాభా కలిగిన ప్రాంతంలో ఆరుగురు సిబ్బందితో 3,562 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. 2500 నుంచి 3500 మంది జనాభా కలిగిన ప్రాంతంలో ఏడుగురు సిబ్బందితో 5,388 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. 3500 పైగా జనాభా కలిగిన ప్రాంతంలో 8 మంది సిబ్బందితో 6054 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. మొత్తం 15,004 గ్రామ వార్డు సచివాలయాలు ఉంటాయి. ఈ అంశాలను సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ ఒకరిని ఆస్పిరేషనల్ సెక్రటరీగా నియమించాలని సూచించారు. వీరి ద్వారా ఎఐ, డ్రోన్ వంటి కొత్త టెక్నాలజీని గ్రామాల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ సెక్రటరీ ద్వారా గ్రామాల్లో, వార్డుల్లో టెక్నాలజీ పరంగా సేవలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. అదే విధంగా ప్రతి ఇంటినీ జియో ట్యాగింగ్ చెయ్యాలని సూచించారు. కనీసం 2500 జనాభాకు లేదా 5 కి.మీ పరిధిలో ఒక సెక్రటేరియట్ ఉండాలని సిఎం సూచించారు. ఏజెన్సీలలో అవసరం అయితే అదనంగా సచివాలయాలు పెంచాలని సూచించారు. గతంలో ప్రతిపాదించిన విధానం ప్రకారం మొత్తం 1,61,000 సచివాలయ ఉద్యోగులు ఉండాలి. కానీ ప్రస్తుతం 1,27,000 మంది మాత్రమే పనిచేస్తున్నారు.

# దేశానికే తలమానికం ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్

## గ్రీన్ కో సంస్థ నిర్మిస్తున్న ఐ.ఆర్.ఇ.పి. పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

- ఒకే చోట సోలార్, విండ్, హైడల్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి
- ప్రాజెక్ట్ పూర్తయితే ప్రత్యక్షంగా, పరోక్షంగా 50 వేల మందికి ఉపాధి
- మూడోవంతు రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చే ప్రాజెక్ట్ ఇది
- అటవీ, రెవెన్యూ శాఖల మధ్య వివాదానికి త్వరలోనే పరిష్కారం
- గ్రీన్ పవర్ ఉత్పత్తి విషయంలో దేశానికి ఈ ప్రాజెక్ట్ ఆదర్శం
- తొలుత ఏరియల్ వ్యూ... తర్వాత రోడ్డు మార్గం ద్వారా ప్రాజెక్ట్ పరిశీలన



**కర్నూలు,జనవరి 11 (వార్తాప్రభ) :** 'ఉమ్మడి కర్నూలు జిల్లాలో గ్రీన్ కో సంస్థ నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ (ఐ.ఆర్.ఇ.పి.) మన దేశానికే తలమానికమైన ప్రాజెక్ట్. ఒకే చోట సోలార్, విండ్, హైడల్... ఇలా మూడు విభాగాల్లో విద్యుత్ ఉత్పత్తి అయ్యేలా ప్రాజెక్ట్ ను డిజైన్ చేసిన విధానం అద్భుతం. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే రాష్ట్రానికి కావాల్సిన విద్యుత్ అవసరాల్లో మూడో వంతు తీర్చవచ్చు. ఈ మెగా పవర్ ప్రాజెక్ట్ వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 50 వేల మంది వరకు ఉపాధి లభిస్తుంద'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతి పెద్దదైన గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తున్న గ్రీన్ కో సంస్థకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్ ఉత్పత్తి రంగంలో శిలాజ ఇంధనాల బదులు పునరుత్పాదక శక్తి ఇంధన విభాగమే ముందంజలో ఉంటుందని, గ్రీన్ పవర్ ఉత్పత్తి విషయంలో దేశానికి ఈ ప్రాజెక్ట్ ఆదర్శంగా నిలుస్తుందని కితాబిచ్చారు. శనివారం ఉమ్మడి కర్నూలు జిల్లాలో గ్రీన్ కో సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ ను పరిశీలించారు. సోలార్ పార్క్, పంప్ స్టోరేజ్ ప్రాజెక్ట్ సైట్ ను ఏరియల్ వ్యూ ద్వారా అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "రాష్ట్రానికే పేరు తెచ్చే ప్రాజెక్టు ఇది. రాళ్లు, రప్పల్లో 10వేల మందికి ఉపాధి కల్పించారు. ఇప్పటి వరకు మన దేశంలో గ్రీన్ కో సంస్థ రూ.లక్షన్నర కోట్లు పెట్టుబడి పెట్టింది. మన రాష్ట్రంలో రూ.30 వేల కోట్లు పెట్టుబడులుపెట్టారు. మరో రూ.20 వేల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. ఒక్క పిన్నాపురం ప్రాజెక్టులోనే దాదాపు రూ. 12వేల కోట్లు పెట్టుబడులు పెట్టారు. మరో రూ. 10 వేల కోట్లు పెట్టుబడులు పెట్టాల్సి ఉంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఇప్పటి వరకు 12 వేల మందికి ఉపాధి కల్పించారు.

**వివాదం పరిష్కరించాలని కేంద్రానికి విన్నవించాం..** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో ఈ ప్రాజెక్ట్ ప్రారంభమైంది. ఐటీ తరవాత ఆయన ఎక్కువ ఫోకస్ చేసింది గ్రీన్ ఎనర్జీ పరిశ్రమపైనే. చలమలశెట్టి అనిల్ ఈ ప్రాజెక్ట్ గురించి చెప్పగానే వెంటనే మొదలుపెట్టాలని ఎంకరేజ్ చేశారు. చాలా తక్కువ కాల వ్యవధిలో ఈ ప్రాజెక్ట్ నిర్మిస్తున్నారు. మొత్తం 2,800 ఎకరాల్లో నిర్మిస్తోన్న ప్రాజెక్టు ఇది. ఇలాంటి సమీకృత ప్రాజెక్టు దేశంలో మరోచోట లేదు. 2800 ఎకరాల్లో 1700 ఎకరాలను ప్రభుత్వం, రైతుల నుంచి గ్రీన్ కో సంస్థ కొనుగోలు చేసింది. కేంద్రం అనుమతితోనే 365 హెక్టార్ల అటవీ భూమిని సంస్థ కొనుగోలు చేసింది. అందుకు నెల్లూరులో రూ.36 కోట్ల విలువైన భూమిని సంస్థ ప్రభుత్వానికి ఇచ్చింది. ఫారెస్టు, రెవెన్యూ మధ్య 45 హెక్టార్ల భూమి వివాదంలో ఉంది. 1962 నుంచి ఈ వివాదం నడుస్తోంది. ఈ భూమి మాదంటే మాది అని రెవెన్యూ, అటవీ శాఖలు అంటున్నాయి. అందులో 11.49 ఎకరాలు రైతుల నుంచి గ్రీన్‌కో కంపెనీ కొనుగోలు చేసింది. ఈ వివాదం పరిష్కరించాలని కేంద్రానికి విన్నవించాం. అలాగే వివాద పరిష్కారానికి మా వంతు సహకారం అందిస్తాం.

**గొప్ప పర్యాటక కేంద్రంగా మారనుంది..** కొద్దిసేపటి క్రితమే ఏరియల్ వ్యూ ద్వారా ప్రాజెక్టును పరిశీలించాను. గని సోలార్ పార్క్, పంప్డ్ స్టోరేజ్, పవర్ హౌస్ చూశాను. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు గొప్ప పర్యాటక కేంద్రంగా, విజ్ఞాన కేంద్రంగా మారబోతోంది. వేలాది మంది ఉపాధి కల్పిస్తున్న ఈ ప్రాజెక్ట్ లో చిన్న చిన్న వివాదాలు ఉంటే మా ప్రభుత్వం తరఫున సహకరించి పరిష్కరిస్తాం. సీఎస్ఆర్ కింద గ్రీన్ కో చాలా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తోంది. పాఠశాల అభివృద్ధి, సేంద్రియ సాగు, గో సంతతి పెంచేలా చూడాలని నా తరఫున కోరుతున్నా. అలాగే కర్నూలు, కడప జిల్లాల్లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయ్యాయని మా దృష్టికి వచ్చింది.

# ఆ ముగ్గురు మంత్రులు ఔట్.. సీఎం రేవంత్ సంచలన నిర్ణయం!



**హైదరాబాద్,జనవరి 11 (వార్తాప్రభ) :** పని తీరు ఆధారంగా ముగ్గురు మంత్రులను కేబినెట్ నుంచి తొలగించాలని సీఎం రేవంత్ రెడ్డి డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఈ లిస్ట్ లో కొండా సురేఖతో పాటు జూపల్లి కృష్ణారావు ఉన్నట్లు తెలుస్తోంది. మూడో మంత్రి ఎవరు అన్న అంశంపై చర్చ సాగుతోంది. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తైన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకోవడానికి సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ముగ్గురు మంత్రులను కేబినెట్ నుంచి తప్పించాలని ఆయన డిసైడ్ అయినట్లు చర్చ సాగుతోంది. శాఖపై పట్టు సాధించకపోవడంతో పాటు జిల్లాల్లోని ఎమ్మెల్యేలతో సఖ్యతగా ఉండని వారిపై వేటు వేస్తారన్న ప్రచారం సాగుతోంది. కొందరు మంత్రులు అనవసర విషయాల్లో జోక్యం చేసుకుంటూ ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారని సీఎం ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. పలుమార్లు హెచ్చరించినా వారి పనితీరు మారకపోవడంతో వేటు వేయడానికే సీఎం సిద్ధమయ్యారన్న చర్చ జోరుగా సాగుతోంది. ఇప్పటికే ఈ విషయంపై హైకమాండ్ తో సైతం రేవంత్ చర్చించినట్లు సమాచారం. వేటు పడే మంత్రుల జాబితాలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కొండా సురేఖ, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన జూపల్లి కృష్ణారావు ఉన్నట్లు తెలుస్తోంది. వీరితో పాటు మరో మంత్రిని కూడా తప్పించాలని సీఎం భావిస్తున్నట్లు సమాచారం. అయితే.. ఆ మంత్రి పేరు మాత్రం ఇంత వరకు బయటకు రావడం లేదు. దీంతో ఆ మంత్రి ఎవరై ఉంటారన్న చర్చ కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా సాగుతోంది. మంత్రి కొండా సురేఖ వివాదాలకు కేరాఫ్ గా మారిన విషయం తెలిసిందే. కేటీఆర్ ను విమర్శించే క్రమంలో సినీ నటుడు నాగార్జున ఫ్యామిలీపై ఆమె చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఇది ప్రభుత్వానికి ఇబ్బందిగా మారింది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని ఆమె పని చేసుకోనివ్వడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. మంత్రిగా ఉండి పోలీస్ స్టేషన్ కు వెళ్లి వార్నింగ్ ఇవ్వడం కూడా తీవ్ర వివాదాస్పదమైంది. ఈ విషయమై వార్నింగ్ ఇచ్చినా కూడా సురేఖ తీరులో మార్పు రావడం లేదన్న చర్చ ఉంది. దీంతో మంత్రివర్గం నుంచి ఆమెను తప్పించాలని రేవంత్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.

**జూపల్లి స్థానంలో శ్రీహరికి ఛాన్స్..?** తన సొంత జిల్లా మహబూబ్ నగర్ కు చెందిన జూపల్లి కృష్ణారావు తీరుపై కూడా సీఎం అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఆశించిన మేర పని చేయడం లేదని.. ఎమ్మెల్యేలతో కూడా సమన్వయం చేసుకోలేకపోతున్నారని సీఎం భావిస్తున్నట్లు సమాచారం. జూపల్లిని తప్పించి ఆయన స్థానంలో వాకిటి శ్రీహరిని మంత్రివర్గంలోకి తీసుకోవడం దాదాపు ఖాయమన్న ప్రచారం కాంగ్రెస్ వర్గాల్లో సాగుతోంది.

# జగన్.. ఇమేజ్ పెరిగిందా.. ఏపీలో బిగ్ హాట్ టాపిక్...!



**తిరుపతి,జనవరి 11 (వార్తాప్రభ) :** వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ ఇమేజ్ పెరిగిందా? ఆయన విషయంలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయా? అంటే.. తాజాగా జరిగిన పరిణామాలను బట్టి ఔననే పరిశీలకులు చెప్పాల్సి వస్తోంది.వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ ఇమేజ్ పెరిగిందా? ఆయన విషయంలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయా? అంటే.. తాజాగా జరిగిన పరిణామాలను బట్టి ఔననే పరిశీలకులు చెప్పాల్సి వస్తోంది. అయితే.. ఇది ఇప్పటికిప్పుడు తీర్మానం చేసే విషయం కూడా కాదనేది మరికొందరి ఆలోచన. ఏం జరిగిందంటే.. తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటన తర్వాత.. బాధితులను పరామర్శించేందుకు జగన్ అక్కడకు వెళ్లారు.నేరుగా ఆయన స్విమ్స్‌కు వెళ్లగా.. అప్పటికే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. మీడియాతో మాట్లాడుతున్నారు. అధికారులపై విమర్శలు చేస్తూ.. వార్నింగులు ఇస్తున్నారు.అందరి చూపూ ఆయన వైపే ఉంది. ఇక, మీడియా గొట్టాలు కూడా పవన్ వైపే ఉన్నాయి. ఇంతలో పెద్ద కోలాహలం.. అరుపులు, నినాదాలు.. జై జగన్ అంటూ.. చేతులు గాలిలోకి లేచాయి. అప్పటి వరకు ప్రశాంతంగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా మారింది. అప్పటి వరకు పవన్ చెబుతున్న మాటలే వినిపిస్తున్న చోట.. అనూహ్యంగా జగన్ నినాదాలు మార్మోగాయి. ఎంతగా అంటే.. పవన్ సైతం ఏం జరిగింది? ఎందుకీ కోలాహలం?%-% అని ప్రశ్నించే స్థాయిలో అక్కడ కోలాహలం నెలకొంది. ఇంతలోనే మరో ఆశ్చర్యకర ఘటన కూడా జరిగింది. నాలుగు ప్రధాన మీడియా సంస్థల ప్రతినిధులు పవన్ మీడియా సమావేశం నుంచి తమ మైకులు తీసుకుని(అప్పటికి పవన్ ప్రసంగిస్తూనే ఉన్నారు) పరుగు పరుగున జగన్ వస్తున్న వైపు పరుగులు తీసారు. దీంతో పవన్ కల్యాణ్‌కు మరింత ఆశ్చర్యం వేసింది. వెంటనే రెండు మూడు ముక్కల్లో తన ప్రసంగాన్ని ముగించిన ఆయన.. అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఈ పరిణామాలను గమనించిన వారు జగన్ విషయంపై ఆసక్తిగా చర్చించుకున్నారు. నిజానికి పవన్‌కు ఉన్న సినీ ఇమేజ్‌తో పోలిస్తే.. జగన్‌కు ఉన్న ఇమేజ్ చాలా తక్కువనే చెప్పాలి. ఇక, మాస్‌లోనూ పవన్‌కు ఉన్న ఇమేజ్‌తో పోలిస్తే. జగన్ వెనుకబడ్డారని చెప్పకతప్పదు. అయినా.. ఇప్పుడు అనూహ్యంగా అందరి చేతులు జగన్ వైపు లేవడం, మీడియా సైతం జగన్ కవరేజీ కోసం పరుగులు పెట్టడం వంటివి ఆసక్తిగా మారాయి. అంతమాత్రాన జగన్ ఇమేజీ పెరిగిపోయిందని కానీ.. పవన్ ఇమేజీ తగ్గిపోయిందని కానీ ఎవరూ విశ్లేషించకపోయినా.. అనూహ్య పరిణామాలు మాత్రం రాజకీయంగా చర్చకు వస్తున్నాయి.

# సంక్రాంతి వేళ శుభవార్త చెప్పిన సీఎం చంద్రబాబు

**అమరావతి,జనవరి 11 (వార్తాప్రభ) :** పండుగ వేళ సీఎం చంద్రబాబు శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు, రైతులు, విద్యార్థులు, చిరు వ్యాపారులు, చిన్న కాంట్రాక్టర్లు, పోలీసు సిబ్బందికి ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు విడుదల చేస్తున్నామని నేడు ప్రకటించారు. రూ.6,700 కోట్ల మేర బకాయిలు విడుదల చేస్తున్నామని వెల్లడించారు. సంక్రాంతి పండుగ సమయంలో రాష్ట్రంలో వివిధ వర్గాలకు మేలు చేసేలా నేడు ఆర్థికపరమైన నిర్ణయం తీసుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. అనేక ఆర్థిక ఇబ్బందులు, అనేక సవాళ్లు ఉన్నప్పటికీ, ఆయా వర్గాలకు మేలు చేయాలనేదే తమ ప్రయత్నమని స్పష్టం చేశారు.

# క్షమాపణ ఒక్కటేనా..? దీక్ష ఏమైనా చేస్తారా..?



**విశాఖపట్నం,జనవరి 11 (వార్తాప్రభ) :** కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నానని మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నానని మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తిరుమల తొక్కిసలాట చాలా బాధాకరం.. ప్రభుత్వం వైఫల్యం వలన ఇలా జరిగింది.. ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థత వలన ఆరు నిండు ప్రాణాలు బలయ్యాయి.. గతంలో ఎన్నడూ ఇలాంటి సంఘటన జరగలేదన్నారు. ఒక ప్రాంతంలో ఉన్న డిఎస్పీ ని సస్పెండ్ చేస్తే మిగతా ప్రాంతాల అధికారుల మాటేంటి..? మరో రెండు ప్రదేశాల్లో తొక్కిసలాట జరిగింది.. ఆ అధికారులను ఎందుకు సస్పెండ్ చెయ్యలేదని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు 8వ తేదీ వరకు కుప్పంలోనే ఉన్నారు.. ఎందుకు సమీక్ష చెయ్యలేదు.. ఏర్పాట్లు ఎలా ఉన్నాయో ఆరా తీయచ్చు కదా.. ఎండోమెంట్ మినిస్టర్ కూడా ఎందుకు రివ్యూ చెయ్యలేదో అర్థం కాలేదు.. రివ్యూ చెయ్యడానికి సీఎం అనుమతి ఇచ్చారో లేదో తెలియదు.. పవన్ కళ్యాణ్ క్షమాపణతో సరిపెట్టారు.. క్షమాపణ ఒక్కటేనా..? దీక్ష ఏమైనా చేస్తారా..? ఆ దీక్ష ఎవరు చేస్తారు..? అని ప్రశ్నించారు.

# పాడి పరిశ్రమ అభివృద్దే లక్ష్యంగా గోకులాల నిర్మాణం

- పాడి, పంటల అభివృద్దే దేశాభివృద్ధి
- గోకులం పథకం కింద షెడ్లనిర్మాణానికి పశువుల పెంపకందార్లకు 90శాతం, గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకందార్లకు 70 శాతం చొప్పున రాయితీలు
- ఉపాధి హామీ పథకం కింద రాయితీ
- పశుపోషకుల్లో ఆనందం
- రూ.2.30 లక్షలతో నిర్మించిన గోకులన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి కొలుసు
- జిల్లాలో మూగజీవుల సర్వే చేయించి ఇంటింటికి వెళ్లి మూగజీవులకు నెక్కల మందులు పంపిణీ చేసిన ఏకైక ప్రభుత్వం మాది..





**ఆగిరపల్లి,జనవరి 11 (వార్తాప్రభ) :** తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడిరైతుల సంక్షేమాభివృద్ధి కోసం చర్యలు చేపట్టిందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. శనివారం ఆగిరపల్లి మండలము నెక్కలం గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులు రూ.2.30 లక్షలతో నిర్మించిన గోకులం చెడ్డును రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ గోకులం షెడ్ల మంజూరుకు శ్రీకారం చుట్టిందన్నారు. గత వైసీపీ పరిపాలనలో గోకులం షెడ్లను పూర్తిగా విస్మరించిందన్నారు. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం మరలా అధికారంలోకి రావడంతో వాటికి పూర్వవైభవం తెచ్చేందుకు అడుగులు వేస్తోందన్నారు. గ్రామాల్లో పశుపోషణ, కోళ్లు, గొర్రెలు, మేకలు పెంపకానికి మెరుగైన వసతి కల్పిస్తూ, పెంపకందార్లను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పశువుల నివాసానికి కొద్దిపాటి స్థలం ఉంటే మినీగోకులం పేరిట షెడ్లు నిర్మించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. పాడి రైతులు అందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 90 శాతం సబ్సిటీ తో ప్రభుత్వం అందించే ఈ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్క పాడి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువుల షెడ్ల నిర్మాణానికి రైతులు సహకరించి తద్వారా పశువుల పెంపకం అభివృద్ధితో దేశాభివృద్ధికి తోడ్పడాలన్నారు. పశు సంవర్ధక శాఖ మరియు జాతీయ లైఫ్ స్టాక్ మిషన్ ఆధ్వర్యంలో ఔత్సాహిక రైతులకు,పశువుల పెంపకం దారులకు నిరుద్యోగులకు ప్రోత్సాహంగా ప్రభుత్వము అనేక రుణాలు అందజేస్తుందన్నారు. వీటిని ప్రతీ ఒక్క పశువుల పెంపకం రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.సన్న ,చిన్నకారు రైతులు రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలు ఇచ్చే ఆర్థిక రుణాలను అంది పుచ్చుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడి రుణాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సన్న, చిన్న, కారు రైతులకు ప్రోత్సాహకరమైన ఋణాలు అందుబాటులో ఉన్నాయి అని వాటిపై అవగహన పెంచుకొని ఋణాలను పొందాలని తద్వారా వ్యాపారాభివృద్ధి చేసుకొని ఆర్థికంగా ఎదగాలని రైతులకు పిలుపు నిచ్చారు. రైతులకు, ఋణాలపై అవగహన మరియు వాటి లబ్ధిపై, వాటిని పొందే విధానంపై బ్యాంకర్స్, మరియు, అగ్రికల్చర్, ఇతర ప్రభుత్వ అధికారులు కలిసి ప్రతీ నెల ఒక మీటింగ్ ఏర్పాటు చేసి రైతులకు,ముక్యంగా పశువుల పెంపకం దారులకు ఋణాలను అందించే భాధ్యత మీ పై ఉందని పశుసంవర్ధక శాఖ అధికారులకు ఆదేశించారు. అలాగే ఆధునిక ప్రపంచంలో వ్యాపారంలో పోటీ పడాలంటే ఆధునిక టెక్నాలజీ జోడించి వ్యాపారం చేస్తే ఆర్థిక ఫలాలు లాభాలు అంది పుచ్చుకోవచ్చని మంత్రి సూచించారు. గొర్రెలు, మేకలు,పశువుల, మూగ జీవుల ఫామ్స్ నిర్మాణానికి కోటి రూపాయలు వరకు ఋణం 50 శాతం సబ్సిటీతో ప్రభుత్వం అందిస్తుందన్నారు.దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే సబ్సిడి ఋణాలను విస్తృతంగా గ్రామ స్థాయిలో ప్రసారం చేయవలసిన బాధ్యత బ్యాంకర్స్, మరియు ప్రభుత్వ అధికారులపై ఉందన్నారు.ఏ ఒక్క రైతులకు బ్యాంకర్స్ ఋణాలు ఇవ్వమని చెప్పిన పక్షంలో నా దృష్టికి తీసుకొస్తే తక్షణమే బ్యాంకర్స్ తో మాట్లాడి ఋణాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ,పశుసంవర్ధక అధికారులు, స్థానిక తెలుగుదేశం,కూటమి నాయకులు, తెలుగుదేశం నాయకులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మినీ గోకులంను ప్రారంభించిన ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్



**విస్సన్నపేట,జనవరి 11 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా 9 గోకులం పశువుల షెడ్లను సంబంధిత గ్రామ ప్రజల చేత ప్రారంభించే పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సంబరాలు జరపడం జరిగింది. తాతకుంట్ల, తెల్లదేవరపల్లి ,చంద్రుపట్ల ,చంద్రుపట్ల ఎల్లి, వేమిరెడ్డిపల్లి, కొండ పర్వ తదితర గ్రామ పంచాయతీల సర్పంచులు ఆయా గ్రామాల పరిధిలో మినీ గోకులంల షెడ్లను ప్రారంభించగా నరసాపురం గ్రామంలో రెండు లక్షల ముప్పై వేల రూపాయలు అంచనా విలువతో ఏర్పాటుచేసిన మినీ గోకులం షెడ్ ను ఎంపీపీ పి ఏం వనజాక్షి రాజేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్న రాట్నాలు, టిడిపి సీనియర్ నాయకులు ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు, తాతకుంట్ల గ్రామ సర్పంచ్ నాగమణి, మాజీ సర్పంచ్ కటారి నరసింహారావు విస్సన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ మురుగుల ప్రసాద్ ,ఏపీవో అనురాధ ఈవో గోపాలకృష్ణ, నరేగా దాస్ వీఆర్వో కాంతారావుతదితరులు పాల్గొన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ నిధులతో నాడు పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 14,2024 సంవత్సరం అక్టోబర్ 20 వరకు జరిగిన వారోత్సవ కార్యక్రమాలలో మండలంలో మంజూరు చేసిన తొమ్మిది షెడ్లు ఏర్పాటు చేశామని ఎంపీడీవో చినరాట్నాలు తెలియజేశారు. గ్రామంలో టిడిపి ప్రస్తుత ప్రభుత్వ పరిపాలనలో సిసి రోడ్లు 660 మీటర్లు 33 లక్షల రూపాయలు నిధులు తో ఏర్పాటు చేయడం జరిగింది అని గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు చెప్పారు. ఈ కార్యక్రమం అనంతరం తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఇటీవల శంకుస్థాపన చేసిన సిసి రోడ్ల పనులను అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి సభ్యులు పరిశీలించారు.

# పేదలకు అందుబాటులో ఆలయన్స్ సేవలు : డాక్టర్ చప్పిడి



**కాకినాడ రూరల్,జనవరి 11 (వార్తాప్రభ) :** పేదలకు అందుబాటులో ఎల్లప్పుడూ అలియన్స్ సేవలు ముందుంటాయని అలియన్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. అలయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీ పద్మారామ్ అధ్యక్షులు పెంకె శివకుమార్ అధ్యక్షతన నడకుదురు సిద్ధార్థ నగర్ లో పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేసారు. ముఖ్యఅతిథిగా అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 106 గవర్నర్ అల్లె వనం శ్రీనివాసరావు మాట్లాడుతూ మంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి పద్మా రామ్ క్లబ్ ను అభినందించారు. కార్యక్రమంలో క్యాబినెట్ కార్యదర్శి కిరణ్ కుమార్ రీజన్ చైర్మన్ సుభద్ర ఆశ వర్కర్లు అమూల్య, మరియ,నాగరత్నం , హ్రితిక్, శ్రీ అభి పాల్గొన్నారు.

# వడ్డె ఓబన్నలోని అసమాన పోరాట పటిమ, ధైర్య సాహసాలు నేటి తరానికి ఆదర్శం..

● జిల్లా కలెక్టరు షాన్ మోహన్ సగిలి



**కాకినాడ,జనవరి 11 (వార్తాప్రభ) :** బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా చేసిన పోరాటంలో వడ్డె ఓబన్న కీలకపాత్ర పోషించారని, పేద రైతులు, గ్రామస్తులు హక్కులను కాపాడటంలో ఓబన్న అసమానమైన పోరాటం చేశారని జిల్లా కలెక్టరు షాన్ మోహన్ పేర్కొన్నారు. ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా కలెక్టరు క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టరు షణ్మోహన్.. బిసి సంక్షేమ శాఖ అధికారులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమానులు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు షణ్మోహన్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం ప్రారంభానికి ముందు 1857లో భారతదేశంలోని బ్రిటిష్ పాలన వ్యతిరేకంగా జరిగిన ప్రతి ఘటనలో వడ్డే ఓబన్న ముఖ్యపాత్ర పోషించారన్నారు. స్వతంత్ర సంగ్రామంలో ఒక అధ్యాయంగా నిలిచి,వడ్డే ఓబన్నలోని ప్రజాస్వామ్య విలువలు, ధైర్య సాహసలను ప్రజలకు తెలియచేయాలనే లక్ష్యంతో ఆయన జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా నిర్వహిచాలని నిర్ణయించడం శుభ పరిణామం అని జిల్లా కలెక్టర్ తెలిపారు. 1807 సంవత్సరం, జనవరి 11న నంద్యాల జిల్లా,సంజమల మండలంలో నొస్సం గ్రామంలో జన్మించిన వడ్డే ఓబన్న బ్రిటిష్ పాలకుల నుంచి పేద రైతులు,గ్రామస్తులు హక్కులను కాపాడటంలో అసమానమైన పోరాటం చేశారన్నారు. బ్రిటీష్ వారిపై వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటంలో వడ్డే,బోయ, యానాది,చెంచు వంటి ఇతర సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులను భాగస్వామ్యం చేసుకుని ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా వడ్డెర సంఘంలో ఆయనకున్న గౌరవం మరింత పెరిగి,బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడిగా, సామాన్యుల హక్కులు కోసం చేసిన పోరాటంలో గొప్ప నాయకుడిగా గుర్తింపు పొందారని జిల్లా కలెక్టరు కొనియాడారు. ఓబన్న పుట్టినరోజును కేవలం ఒక జయంతి కార్యక్రమంగా జరుపుకోకుండా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా చేసిన స్వాతంత్ర పోరాటంలో ధైర్య సహసాలు, ప్రజా ప్రయోజనం కోసం చేసిన కృషి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎం. లల్లి,కాకినాడ డివిజన్ సహాయ బీసీ సంక్షేమ అధికారి తేజోమూర్తుల వీరభద్ర ప్రసాద్,కార్యాలయ పర్యవేక్షకులు గోవాల సతీష్ కుమార్, సిబ్బంది కారపు సూర్య శివ ప్రసాద్, ఈశ్వరి, మధు, యేసురత్నం, హెచ్చబ్లూఓలు బహుదూర్, వై. కల్పన, పి. జయసుందరి తదితరులు పాల్గొన్నారు.

# వై ఎస్ జగన్ కాలనీలను ఎన్.టీ.ఆర్. నగర్ కాలనీలుగా పేరు మార్చడం ఖండిస్తున్న - కన్నమాల



**పెనుగంచిప్రోలు, జనవరి 11 (వార్తాప్రభ) :** రాష్ట్ర గృహనిర్మాణ శాఖ హౌసింగ్ కాలనీల 'పేరును జగనన్న కాలనీలు' నుండి ఎన్ టీ ఆర్ నగర్లు''గా మారుస్తూ చంద్రబాబు, మరియు కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను అని వైస్సార్సీపీ ఎస్ సి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కన్నమాల, శామ్యూల్ అన్నారు, శనివారం తోటచర్ల గ్రామం లో తన దళిత వాడలోవైసిపి కార్యకర్తల మధ్య విలేకర్లతో మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్న 14 సంవత్సరాల కాలంలో ఒక్క పేదవాడి కన్నా ఇళ్ల స్థలం,గృహ నిర్మాణం చేసిన దాఖలాలు లేవు. వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత కులం,మతం, పార్టీ చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్రములో ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆధునికంగా గృహ నిర్మాణం చేసి మోడల్ కాలనీలు తయారు చేయడం జరిగింది. కొన్ని లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి పేరున వున్న జగనన్న కాలనీల పేర్లు మార్చడం చంద్రబాబు ప్రభుత్వం యొక్క డొల్లతనం తెలుస్తుంది. కాలనీల పేర్లు మార్చినంత మాత్రనా గృహ లబ్ధి పొందిన రాష్ట్ర పేద ప్రజలుగుండెల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేరుని తీసివేయలేరు అన్నారు...

# శనగపాడు అంగన్వాడీ 3 లో సంక్రాతి సంబరాలు...



**పెనుగంచిప్రోలు, జనవరి 11 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని శనగపాడు గ్రామ అంగన్వాడి కేంద్రం 3 లో సంక్రాంతి సంబరాలు శనివారం నిర్వహించడం జరిగినది. పిల్లలకు సంక్రాంతి యొక్క ప్రాముఖ్యతను విశిష్టతను తెలియజేసే,భోగి పళ్ళు,భోగి మంటలు వేయటం,గాలిపటాలు ఎగరవేయటం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు, వివిధ కార్యక్రమాలను నిర్వహించారు,ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త సీత, హెల్పర్ రమాదేవి, అంగన్వాడి పిల్లలు పాల్గొన్నారు,

# రాష్ట్రస్థాయి ఇన్విటేషన్ కబడ్డీ టోర్నమెంట్ ను ప్రారంభించిన అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు..

● క్రీడా స్ఫూర్తిని చాటాలి.. సాధనతో ఏదైనా సాధించవచ్చు.. అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్..

● మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంలో క్రీడలు పాత్ర క్రీడా పోటీలలో గెలుపు ఓటములు సహజం.. కాకి రమేష్...





**బాపట్ల, జనవరి 11 (వార్తాప్రభ) :** సంక్రాంతి పండగ సందర్భంగా బాపట్ల మాజీ కబాడీ క్రీడాకారుల ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్ ను శనివారం బాపట్ల పట్టణ మునిసిపల్ హై స్కూల్ నందు కబడ్డీ పోటీలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విన్నకోట సురేష్ కబాడీ ప్లేయర్లను పరిచయం చేసుకున్నారు. విద్యార్థులు విద్యాపరంగా క్రీడా పరంగా రాణించాలని జిల్లాకు రాష్ట్రానికి దేశానికి తమ సేవలను అందించాలని విన్నకోట సురేష్ పిలుపునిచ్చారు. పోటీల సమయంలో ఎదురయ్యే ఎదురుదెబ్బలు నిరుత్సాహానికి గురి కాకూడదని, ప్రతి ఓటమి భవిష్యత్తు విజయానికే అవకాశం గా నిలుస్తుందని క్రీడల్లో పాల్గొనే వారికి భరోసా ఇచ్చారు. నైపుణ్యం కలిగిన క్రీడాకారులు వారి స్థానిక ప్రాంతాలకు మించి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఇంకో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకి రమేష్ మాట్లాడుతూబీ క్రీడలు శారీరిక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని చిన్నతనం నుంచి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని క్రీడ పోటీల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధనే ముఖ్యమని తెలిపారు. అనంతరం బాపట్ల మునిసిపల్ హై స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ ఎన్సిసి ఆఫీసర్ కత్తి శ్రీనివాసరావు మాట్లాడుతూబీ ఈ పోటీలు రెండు రోజులు జరుగుతాయని అందులో భాగంగా ఆరు జిల్లాల నుంచి కబాడీ ప్లేయర్లను పిలవడం జరిగిందని తెలిపారు... గెలుపొందిన వారికి ఆరు బహుమతులు గా కేటాయించడం జరిగిందని అన్నారు.. మొదటి బహుమతి 15, 116, వడ్డూరి వెంకటేష్, ద్వితీయ బహుమతి కొటికలపూడి రమేష్ 12116, తృతీయ బహుమతి కాకి రమేష్ 10,116లు , నాలుగవ బహుమతి శరత్ కుమార్ 7116లు, ఐదవ బహుమతి కోళ్లపూడి ఉపేంద్ర గుప్తా 5116, ఆరవ బహుమతి తిరుమల శెట్టి సుబ్బారావు 4116, ఈ టోర్నమెంటుకు ప్రత్యేక దాతలు, జక్క శ్రీనివాసరావు, శ్రీను, గోపాలం లక్ష్మీనారాయణ, రాష్ట్రస్థాయి టోర్నమెంట్ కు రెండు రోజులు జరుగు క్రీడాకారులకు భోజన వసతి కల్పించిన అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ ను ఎన్సిసి మాస్టర్ కత్తి శ్రీనివాసరావు, తిరుమల శెట్టి సాంబు, ప్రత్యేకంగా అభినందించారు.. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ట్రెజరర్ కబాడీ సెక్రెటరీ ఉమ్మడి గుంటూరు జిల్లా ఎం సుబ్బరాజు, ఉమ్మారెడ్డి వెంకట రామారావు, మధు, వసంతరావు, జనసేన నాయకులు కారుమూరి ఆంజనేష్, మాజీ కబాడీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు...

# బ్రిటిష్ సైన్యాన్ని ఎదిరించి పేద ప్రజలకు అండగా నిలిచిన వడ్డే ఓబన్న చిరస్మరణీయులు

**రాష్ట్ర బీసీ నేత పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్**



**మార్కాపురం, జనవరి 11 (వార్తాప్రభ) :** 1945వ సంవత్సరంలో బ్రిటిష్ వారి పనుల విధానానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపినటువంటి స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న గారి జయంతిని శనివారం మార్కాపురం బీసీ భవన్ లో నిర్వహించారు. 1846 వ సంవత్సరంలో కర్నూలు జిల్లా కోవెలకుంట్ల తాసిల్దార్ కార్యాలయం పై దాడి చేసి గ్రామస్తులు ఖజానా నిధులను పేద ప్రజలకు పంపిణీ చేశారు దీనికి ప్రతిగా బ్రిటిష్ వారు తిరుగుబాటుదారులపై పోరు ప్రకటించారు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన ఓపెన్ అనేక యుద్ధాలలో తన పోరాటపాటలతో బ్రిటిష్ సైన్యాన్ని ఎదిరించారు ఆయన సైన్యంలో వడ్డే బోయ యానాది చెంచులు వంటి వారు భాగస్వాములుగా ఉండి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా దండయాత్రలను చేసేవారు 1857 సిపాయిల తిరుగుబాటు స్వాతంత్ర సమరానికి ముందు భారతదేశంలో బ్రిటీష్ పాలన వ్యతిరేకంగా జరిగిన ప్రతి సంఘటనలోనూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ము ఖ్యమైన నాయకుడిగా వడ్డే ఓబన్న ఉద్యమాలు కొనసాగించాడు... వడ్డే ఓపెన్ యొక్క పోరాట పట్టి మనం గుర్తించినటువంటి తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వడ్డే ఓపెన్ గారి జన్మదిన నిర్వహించాలని ప్రకటించడం ఎంతో గౌరవ సూచికమని పలువురు బీసీ నాయకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు 2025 జనవరి 8వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు వెనుకబడిన సంక్షేమ శాఖ ద్వారా వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా జరుపుకోవాలని నిర్ణయించడం ఆదేశం వల్ల వడ్డే ఓపెన్ వారసత్వాన్ని గౌరవించేలా ఆయన త్యాగాలను సమాజం కోసం ఆయన చేసిన సేవలను గుర్తించుకోవడం జరుగుతున్నది వడ్డే ఓపెన్ యొక్క వీరత్వము ధైర్య సాహసాలు దేశభక్తి ప్రజల హృదయాలలో నిలిచిపోయాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ తెలిపారు భారత స్వాతంత్ర ఉద్యమంలో ఒక గణనీయమైన పాత్రను పోషించిన ముఖ్యమైన వ్యక్తిగా స్వరాజ్య పోరాటంలో ఆయన చేసినటువంటి కృషికి బ్రిటిష్ పాలన వ్యతిరేకంగా సాగించిన ఉద్యమానికి అందరూ ఎంతో గౌరవించబడిందని పి ఎల్ పి యాదవ్ తెలిపారు.. వడ్డే ఓబన్న గారి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడానికి పూనుకోవడంతో బీసీ లందరికీ తెలుగుదేశం పార్టీ అధినేత చేసినటువంటి కృషిని అభినందిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రంగస్వామి గౌడ్ ఒక ప్రకటన చేశారు. నేటి ఈ కార్యక్రమంలో బీసీ భవన్ కమిటీ అధ్యక్షుడు గోసు సుబ్బారావు యాదవ్,రజక సంఘం నుండి రాచకొండ శ్రీనివాసులు సూర్యబాలిజ సంఘం నుండి చంద్రగిరి పురుషోత్తం గౌద సంఘం నుండి గజ్జ రమణ గౌడ్, కంచర్ల నాగార్జున గౌడ్, వరదాసు అంకయ్య గౌడ్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం తరఫున వంకేశ్వరం శ్రీనివాసులు రంగారావు, వాల్మీకి సేవా సంఘం తరఫున మండ్ల శ్రీనివాసులు, యాదవ సంఘం తరఫున మెట్ల చెంచయ్య యాదవ్, పిన్నిక చక్రపాణి యాదవ్, బత్తుల అల్లూరయ్య యాదవ్, నాగం రామకృష్ణ యాదవ్, అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, వడ్డే ఓబన్న చిత్రపటానికి నివాళులర్పించారు.

# వినియోగదారుల హక్కులు-పరిరక్షణపై అవగాహనా సదస్సు

**జి.కొండూరు,జనవరి 11 (వార్తాప్రభ) :** జిల్లా వినియోగదారుల కమీషన్, విజయవాడ ఆధ్వర్యంలో మండలంలోని కవులూరు గ్రామ శివారు ధన్వంతరి ఛారిటబుల్ ట్రస్ట్ ప్రాంగణం లో ఈ నెల 12 వ తేదీ ఆదివారం వినియోగదారుల హక్కులు-పరిరక్షణపై అవగాహనా సదస్సు నిర్వహించనున్న ట్లు ట్రస్ట్ చైర్మన్ జువా వెంకటేశ్వరరావు శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన సదస్సుతో పాటు నెలవారీ వైద్య శిబిరం జరుగుతుందని జె వి ఆర్ తెలియజే శారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేలపూడి చిరంజీవి(జడ్జి)వినియోగదారుల కోర్టు, విజయవాడ ఏ వి రమణ సభ్యుడు, వినియోగదారుల కోర్టు,కె. జయరాజు మాజీ అదనపు పబ్లిక్ ప్రాసి క్యూటర్ విజయవాడ, జి.నారాయణ రెడ్డి మాజీ పీపీ, పోక్సో కోర్టు హాజరవుతారని వెల్లడించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగించుకోవలసినదిగా జువ్వా వెంకటేశ్వరరావు కోరారు.

# కనుమూరి సూర్యనారాయణ రాజు కి కన్నీటి వీడ్కోలు





**హనుమాన్ జంక్షన్,జనవరి 11 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ ప్రముఖులు కనుమూరి సూర్యనారాయణ రాజు అంత్య క్రియలు శనివారం వైభవంగా నిర్వహించారు. శాస్త్రోక్తంగా పురోహితులు కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాలనుండి బంధువులు స్నేహితులు అభిమానులు తరలివచ్చి కనుమూరి సూర్యనారాయణ రాజు భౌతిక కాయాన్ని కడసారి చూసి నివాళులు అర్పించారు. హనుమాన్ జంక్షన్ లోని ఆయన నివాసం నుంచి అంతిమ యాత్ర కొనసాగింది. వందలాది మంది అభిమానులు ఈ అంతిమ యాత్ర లో పాల్గొన్నారు. రహదారులపై పూల వర్షం కురిపించారు. మందుగుండు సామాగ్రి కాల్చారు. అభయాంజనేయస్వామి ప్రథమ భక్తుడైన అంతిమ యాత్ర వాహనాన్ని అభయాంజనేయ స్వామి దేవస్థానం వద్దకు తీసుకువచ్చి స్వామి వారికి చూపించారు. మందుగుండు సామాగ్రి తో హనుమాన్ జంక్షన్ మారుమోగింది. అంతిమ యాత్ర నూజివీడు రోడ్డు గుండా బాపులపాడు స్మశాన వాటికకు చేరుకుంది. అనంతరం దహన సంస్కారాలు నిర్వహించారు.

# కాకినాడ తీర ప్రాంతంలో పరిశ్రమల వ్యర్థాల కాలుష్యంపై చర్యలు తీసుకోవాలి

● ఆలివ్ రిడ్లీ జాతి తాబేళ్లను రక్షించాలి



**కాకినాడ,జనవరి 11 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లాలో ఉన్న అనేకరకాల పరిశ్రమల వ్యర్థాల కాలుష్యం వల్ల ఇక్కడ ఉన్న అపారమైన మత్స్య సంపదకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని తక్షణమే కాలుష్య నివారణ చర్యలు తీసుకోవాలని జనసేన నాయకులు డా. మల్లాడి రాజేంద్ర ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సముద్రతీరం వెంబడి ఉన్న పరిశ్రమలు వ్యర్థాలను శుద్ధిచేసి కాలుష్య నియంత్రణ నిబంధనలు ప్రకారం నిర్దేశిత ప్రాంతంలోనే వాటిని వదిలేలా చూడటం ద్వారా మత్స్య సంపదకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మత్స్యకారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. ముఖ్యంగా చమురు సంస్థలు ఓఎన్జీసీ,రిలయన్స్ సంస్థల చమురు,గ్యాస్ నిక్షేపాలు వెలికితీతతో సముద్ర, నదీ జలాలు కలుషితం అవుతున్నాయన్నారు. మత్స్య సంపదకు తీవ్ర నష్టం జరుగుతోం దన్నారు. తీర ప్రాంతాల్లోని మత్స్యకారులతో పాటు, గౌతమి గోదావరి నదీ ప్రాంత మత్స్యకారులు జీవ నోపాధిని కోల్పోతున్నారని అన్నారు. ఎంతో అరుదైన ఆలివ్ రిడ్లీ జాతి తాబేళ్ళు ఈ కలుషిత వ్యర్థాల వల్ల చనిపోతున్నాయని వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందని ఈ విషయంలో మత్స్యకారులు పూర్తి సహకారం అందిస్తారన్నారు. కొంతమంది అధికారులు ఈ తాబేళ్ల విషయంలో మత్స్యకారులపై నిందలు వేస్తున్నారని అవి పూర్తిగా అవాస్తవాలు అన్నారు. ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ ఈ సమస్యల పట్ల నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఇచ్చిన ఆదేశాల ప్రకారం అధికారులు సత్వర చర్యలు తీసుకొని మత్స్యకారులను ఆదుకోవాలని మల్లాడి అన్నారు. దీనిపై సమగ్ర నివేదికను త్వరలో డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అందజేయనున్నట్లు మల్లాడి పేర్కొన్నారు.

# జీవో 117 రద్దు అధికారిక నిర్ణయం పై హర్షం..

● డెమొక్రటిక్ పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు డి.శ్రీను



**విజయవాడ,జనవరి 11 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్యారంగాన్ని విధ్వంసం చేసిన జీవో ఎం.ఎస్ నెంబర్ 117 రద్దు పై అధికారిక ప్రకటన చేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్న విద్యాశాఖ నిర్ణయాన్ని డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ హర్షం వ్యక్తం చేస్తుందని రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు. డాక్టర్ డి శ్రీను పి వెంకటేశ్వరరావు. తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ జీ వో 117 రద్దు నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ రాష్ట్ర మంతా పర్యటించి వివిధ వర్గాల అభిప్రాయం తెలుసుకొని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు రూపొందిస్తామని ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదు తరగతులు. ఉన్నత పాఠశాలలో ఆరు నుంచి 10 తరగ తులు ఉంటాయని..ప్రతి గ్రామ పంచాయతీ లో 5 గురు టీచర్లతో. ఒక మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన పాఠశాల విద్యాశాఖ కమిషనర్ వి విజయ రామరాజు ని ప్రత్యేకంగా కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘానికి అనుబంధంగా ఉపాధ్యాయ సేవాదళ్ ను ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది రూపాయల వ్యయంతో ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి విద్యా ప్రమాణాలు అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేస్తూ నిర్మాణాత్మకమైన మద్దతు పాఠశాల విద్యాశాఖకు అందజేస్తున్నామని తెలియజేశారు.

# ముందస్తు సంక్రాంతి సంబరాలల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**పెనుగంచిప్రోలు,జనవరి 11 (వార్తాప్రభ) :** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు లో ముందస్తు సంక్రాంతి సంబరాలను శనివారం వేడుకగా నిర్వహించారు,ఇందులో భాగంగా తూర్పు బజారులోని గణేష్ రైస్ మిల్ సమీపంలో రంగ వల్లులువేసివేడుకలు జరుపుకున్నా రు,ఈ వేడుకలను స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చింతలా సీతారామయ్య,కోడిని పట్టుకొని సంతోషంగా గడిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భవష్యత తరాల వారికి మన సాంప్రదాయాలు, కట్టుబాటులు, పండుగలు గుర్తు ఉండేలా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా స్థానికులు వేసిన రంగవల్లులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చింతల సీతారామయ్య,మాజీ జడ్ పి టీ సి. గజ్జి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, శ్రీ తిరుపతమ్మఅమ్మ వారి ఆలయ మాజీ చైర్మన్,కర్ల వెంకటనారాయణ, తెలుగు యు వ త నాయకులు మాదినేని. వెంకట్రావు,చుంచు. రమేష్, ఉమ్మి నేని, పుల్లయ్య బాబు,మండల స మై ఖ్య అధ్యక్షురా లు, కర్ల, కోటేశ్వరి,బొల్లం, లింగయ్య,కుంభం చిరంజీవి,బాడిశ, పెద్ద మీరయ్య,మరియు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ యువజన ఉత్సవాలు సంక్రాంతి సంబరాలు




**పెడన,జనవరి 11 (వార్తాప్రభ) :** నందమూరు లోని శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి జాతీయ యువజన దినోత్సవం శనివారం నాడు ఘనంగా నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా విజయవాడ సీతానగరం రామకృష్ణ మఠం స్వామీజీ శ్రీ జ్ఞాన ఆకర్షనంద హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత వివేకానంద ను ఆదర్శంగా తీసుకుని దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. మానవత్వంతో మంచి విలువలతో కూడిన విద్య తో పాటు ఉపాధి అవకాశాలు మెరుగుపడే విధంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జి ఎం ప్రసాద్ సెక్రటరీ మెహర్ బాబా కరస్పాండెంట్ కుమార్ బాబు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ బాబా సాయికుమార్ ప్రిన్సిపాల్ డాక్టర్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ రాజా రమేష్ డిప్లొమా ప్రిన్సిపాల్ ప్రసాద్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం!!

- వారి పట్ల ప్రేమగా వ్యవహరించాలి
- ట్రై సైకిళ్లు, సెల్ ఫోన్లు, వినికిడి యంత్రాలు పంపిణీ
- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 11 (వార్తాప్రభ ప్రతినిధి)**దివ్యాంగుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, సెల్ ఫోన్లు, వినికిడి యంత్రాలు, చేతి కర్రలు ఉచితంగా పంపిణీ చేశారు రాజ్ ఠాకూర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...... దివ్యాంగుల పట్ల ప్రేమగా వ్యవహరించాలి అని తెలిపారు. రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. దివ్యాంగులు సైతం అన్ని రంగాల్లో దూసుకుపోవాలన్నది తన ఆకాంక్ష అని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్, సంబంధిత ప్రభుత్వ అధికారులు, పలువురు కార్పొరేటర్లు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కె.యం ప్రతాప్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాచనోళ్ల లక్ష్మి



**కుత్బుల్లాపూర్ జనవరి 11 (వార్తాప్రభ)** : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా రెండవసారి నియమితులైన సందర్భంగా రాచనోళ్ల లక్ష్మి తన రాజకీయ గురువు అయినటువంటి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ ని శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, నియామక పత్రాన్ని ఆయన చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రతాప్ ఆమెకు అభినందనలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ... మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఆమెకు తెలిపారు.

## కమ్యూనిటీ హాల్ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జనవరి 11 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని కృషి కాలనీ సాయి బాబా నగర్ నందు కమ్యూనిటీ హాల్ కొరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా 10లక్షలు మంజూరు అయిన సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి విచ్చేసి పనులను ప్రారంభించారు. అనంతరం కృషి కాలనీ సభ్యులు నియోజకవర్గ ఇంచార్జి హన్మంత్ రెడ్డి ని శాల్వాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి, మాజీ ప్రెసిడెంట్ మాజిద్ పాషా, రాజి రెడ్డి, వెంకట్ రెడ్డి, ఆనంద్, అంజి రెడ్డి, నర్స గౌడ్, సత్తి రెడ్డి, శాంతయ్య స్వామి, ప్రభాకర్, రామ్ రెడ్డి, మురళి, గోపాల్, సిద్ది రాములు, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, హరి కిరణ్, ద్వారంపూడి నాగి రెడ్డి, నగేష్ రెడ్డి, గురువ రెడ్డి, కరణ్, రాజు చారి, యూసుఫ్, నాగేంద్ర, శ్యామ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొలం హనుమంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన రాచనోళ్ల లక్ష్మి



**కుత్బుల్లాపూర్ జనవరి 11 (వార్తాప్రభ)** : మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా రాజానోళ్ల లక్ష్మి నియమింపబడిన సందర్భంగా శనివారం కుత్బుల్లాపూర్ నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మధ్యదా పూర్వకంగా కలిశారు. అనంతరం హన్మంత్ రెడ్డి ని శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జాజాల రమ్య, సరస్వతి, శోభ రాణి, సత్యనారాయణ పాల్గొన్నారు.

# రామగుండం రత్నంలా మెరవాలి!!

- అభివృద్ధిని చూసి ప్రజలు మురవాలి
- వ్యాపార రంగానికి పూర్వవైభవం తీసుకొస్తా
- షాపింగ్ మాల్స్, మార్ట్స్, షోరూమ్స్ పెరగాలి
- సింగరేణి సహకారంతో కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్
- "డెవలప్మెంట్"కై కఠిన నిర్ణయాలు తప్పవు
- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 11 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం రత్నంలా మెరవాలి అన్నది తన పాలన లక్ష్యం అని అన్నారు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. ఈ మేరకు శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...... నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు మురవాలి అని తెలిపారు. వ్యాపార రంగానికి పూర్వవైభవం తీసుకొని రావడం కొరకు ఆక్రమిత స్థల నిర్మాణాలను కూల్చివేస్తూ, ట్రాఫిక్ ఫ్రీ ఏరియాలను ఏర్పాటు చేస్తూ, సుందరంగా, విశాలంగా కనబడే కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణంలను సింగరేణి సంస్థ సహకారంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. రామగుండం ప్రాంతంలో షాపింగ్ మాల్స్, మార్ట్స్, షోరూమ్లను ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా పెద్ద పెద్ద భవనాలను సైతం నిర్మిస్తామని అన్నారు. ఒకరిద్దరు ఇబ్బందుల కోసం లక్షలాదిమంది ప్రజలను ఇబ్బందికి గురి చేయను అని స్పష్టం చేశారు. అభివృద్ధి కోసం కఠినమైన నిర్ణయాలు తీసుకోక తప్పదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్, నగర మేయర్, పలువురు కార్పొరేటర్లు, సింగరేణి అధికారులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# నవ భారత్ నిర్మాణంలో ఎన్టీపీసీదే ప్రధాన పాత్ర!!

- పారిశ్రామిక రంగ అభివృద్ధిలో క్రియాశీలకం
- సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో ముఖ్య అడుగులు
- కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో ముందు వరుసలో
- రక్షణ, ఉత్పత్తి ఎన్టీపీసీకి రెండు కళ్ళు

ఎన్టీపీసీ ఈడీ చందన్ కుమార్ సమంత



**పెద్దపల్లి/ రామగుండం: జనవరి 11 (వార్తాప్రభ ప్రతినిధి)** నవ భారత్ నిర్మాణంలో ఎన్టీపీసీ ప్రధాన పాత్ర పోషిస్తుండడం హర్షించదగిన విషయమని అన్నారు రామగుండం, తెలంగాణ ఎన్టీపీసీ ప్రాజెక్టుల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (హెడ్ ఆఫ్ ది ప్రాజెక్ట్) చందన్ కుమార్ సమంత. ఈ మేరకు శనివారం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సమంత తన ఉన్నత అధికారుల బృందంతో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ప్రాజెక్టుల రక్షణ, ఉత్పత్తి, ఇతరత్రా అంశాలను వెల్లడించారు. పారిశ్రామిక రంగ అభివృద్ధిలో క్రియాశీలకంగా ఎన్టీపీసీ సంస్థ కరెంట్ ఉత్పత్తిని కొనసాగిస్తున్నదని అన్నారు. సోలార్, ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో ముఖ్య అడుగులు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో ముందు వరుసలో ఉన్న సంస్థ ప్రభావిత గ్రామాల ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి దోహదపడటం, సంస్కృతి, సాంప్రదాయాల కార్యక్రమాలకు నిధులను కేటాయించడం జరుగుతున్నదని అన్నారు. సంస్థకి రక్షణ, ఉత్పత్తి రెండు కళ్ళు అని అభివర్ణించారు. రానున్న 3X800 మెగావాట్ల ప్రాజెక్టులు దేశం నవనిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించనున్నట్లు తెలిపారు. స్థానిక రిజర్వేషన్ల ప్రకారం ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. మీడియా సమావేశంలో వివిధ విభాగాల జీఎంలు ఏకే త్రిపాఠి, ఏఆర్ డాష్, సంపత్, సంతోష్ తివారి, కేసి సింగరాయ్, బిజోయ్ కుమార్ సికదార్, డిఎస్ రావత్, హెచ్ఆర్ పిఆర్ఓ రూపాలి తదితరులు పాల్గొన్నారు.

# దుగ్యాల శ్రీనివాసరావు సేవలు చిరస్మరణీయం

- దుగ్యాల శ్రీనివాసరావు 4వర్ధంతి సందర్భంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మహా అన్నదానం
- డిఎస్ఆర్ చారిట్రబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు వెల్తూరి మల్లేష్



**తొర్రూరు జనవరి 11(వార్తా ప్రభ)** మాజీ శాసనసభ్యులు డాక్టర్ దుగ్యాల శ్రీనివాసరావు నియోజకవర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయమని డి ఎస్ ఆర్ చారి ట్రబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు వెల్తూరి మల్లేష్ అన్నారు. దుగ్యాల శ్రీనివాసరావు 4 వర్ధంతి సందర్భంగా శనివారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో డి ఎస్ ఆర్ చారి ట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ సహాయం క్రిష్ణ కిషోర్ రెడ్డి, (డిసిసిబి డైరెక్టర్) పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుగ్యాల శ్రీనివాసరావు చెన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గా గెలిచినప్పుడు ఆయన చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ నాడు 100 ల మంది అంగన్వాడీ టీచర్లు ఉన్నారంటే దానికి కారణం దుగ్యాల శ్రీనివాసరావు అని అన్నారు. ఆయన చనిపోయి నాలుగు సంవత్సరాలు అయినా కూడా మా అందరిలో బ్రతికే ఉన్నారన్నారు.శ్రీనివాస రావు పేరు చిరస్థాయిలో నిలిచెల (డి ఎస్ ఆర్) చారిట్రబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న మహా అన్నదాన కార్యక్రమం అభినందనీయమన్నారు.ప్రతి సంవత్సరం శ్రీనివాస్ రావు పుట్టిన రోజు వర్ధంతి రోజు అన్నదాన కార్యక్రమం వెల్తురు మల్లేష్ నిర్వహిస్తున్నాడని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యకర్తలు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిబింబం సంక్రాంతి పండగ - ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,జనవరి 11 (వార్తాప్రభ)**:మియాపూర్ డివిజన్ పరిధిలోని బీకె ఎనక్లేవ్ కాలనీ లో కెకె డిజిటల్ వారి ఆద్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల కార్యక్రమంలో కార్పోరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,బలగం మూవీ ఫేమ్ సంజయ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ముగ్గుల ను తిలకించి,మహిళ సోదరీమణులను అభినదించి, విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సంక్రాంతి సంబురాలలో మహిళ సోదరీమణులు భాగస్వాములు కావడం అభినందనీయం అని,మన సంస్కృతీ సంప్రదాయాలను ,సంక్రాంతి పండుగ విశిష్టత ను నేటి తరం వారికి తెలియచేయడం ఈ




ముగ్గుల పోటీ ప్రత్యేకత అని,దీనిని నిర్వహించిన కెకె డిజిటల్ వారు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా అభినందనీయమని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.సంక్రాంతి వాతావరణం ముందే వచ్చినట్టు కనిపిస్తుందని,సంక్రాంతి పండుగను పల్లె వాతావరణం ను ప్రతిబింబించేలా ఈ ముగ్గులు ఎంతగానో గొప్పగా వర్ణించారు అని,సంక్రాంతి పర్వదినం ను ప్రతిబింబించేలా చిత్రపటం తో కూడిన వేసిన ముగ్గులు ఎంతగానో ఆకట్టుకున్నాయి అని వాటి ని వేసిన వారిని ప్రత్యేకంగా అభినదించడం జరిగినది. అదేవిధంగా చూడ చక్కని ముగ్గులు వేయడం చాలా గొప్ప విషయం అని,ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు పీఏసీ చైర్మన్ గాంధీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించిన కెకె డిజిటల్ మరియు మహిళ కమిటీ సభ్యులను పీఏసీ చైర్మన్ గాంధీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,చంద్రిక ప్రసాద్ గౌడ్,నరేందర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి, సుప్రజ,నరేష్ ,శివ,శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్,చందు,కల్పన,లత, లక్ష్మీ మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## కె.పి.హెచ్.బి. కాలనీ కల్చరల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ముగ్గుల పోటీలు



**కూకట్ పల్లి,జనవరి11(వార్తాప్రభ)**:కెపిహెచ్బి కల్చరల్,వెల్ఫేర్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీజేఆర్ జ్ఞాపకార్థం ముగ్గుల పోటీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.పీజేర్ ముగ్గుల పోటీ కార్యక్రమం శేరి మమతా సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ముగ్గుల పోటీ కార్యక్రమము మహిళలు సంతోషంగా పాల్గొని వారి వారి ఆలోచనలు అనుగుణంగా వివిధ రకాల ముగ్గులు వేశారు. అందులో ఒకటి నుంచి ఆరు వరకు ఉత్తమమైన ముగ్గులను ఎంపిక చేసి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాటిస్పేట్ చేసిన ప్రతి ఒక్కరికి గిఫ్ట్ బాక్స్ లు బహుకరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రేష్మ,లక్ష్మి,జోజమ్మ,మారుతి, తమ్మినేని ప్రవీణ్ కుమార్, సంజీవరావు,రాజేష్ గౌడ్,ఫణింద్ర కుమార్,పిడికిటి గోపాల్ చౌదరి,రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి.

**-డివిజన్ పర్యటనలు అధికారులకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదేశం**



**శేరిలింగంపల్లి,జనవరి 11 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి ప్రాంతంలోని మంజీరా డైమండ్ హైట్స్,మంజీరా పర్పుల్ టౌన్, మంజీరా డైమండ్ టవర్స్ గేటెడ్ కమ్యూనిటీలను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సందర్శించారు. అనంతరం గేట్డ్ కమ్యూనిటీ వాసులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అక్కడి సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా తమ కాలనీలో ఎన్నాళ్లుగానో ఉన్నడ్రైనేజీకి అవుట్ లెట్ సమస్య, సీసీ రోడ్లు,స్టార్మ్ వాటర్ డ్రెయిన్ లైన్ నిర్మాణం,మంజీరా డైమండ్ టవర్స్ ఈ బ్లాక్ సైడ్ గేట్ మూసివేయడం వల్ల రహదారి నిర్మానుషంగా ప్రాంతంగా మారిందని,దుష్ట తత్వాలు మద్యం సేవనానికి ఉపయోగిస్తున్నారని తెలియజేశారు.అనంతరం తమ కాలనీలో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్,చిల్డ్రన్స్ పార్క్,క్రీడా ప్రాంగణం,మరియు విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వారికి వినతి పత్రం అందజేశారు.దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు. డ్రైనేజీకి అవుట్ లెట్ ను ఏర్పాటుచేసి,డ్రైనేజీ కాలువలు నిర్మించాలని,అందుకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.సీసీ రోడ్లు ప్రతిపాదనలు సిద్ధం కాగానే నిధులు మంజూరు చేయించి త్వరగా పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తామని తెలిపారు.స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణం,మరియు పార్క్ అభివృద్ధి పనుల కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతిపాదనల ప్రకారం అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేయించి ప్రజల కష్టాలను తొలగిస్తామని,కాలనీల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంజీర డైమండ్ టవర్స్ ప్రెసిడెంట్ ప్రసాద్,సెక్రెటరీ శ్యామ్ ప్రదన్,గేటెడ్ కమ్యూనిటీ వాసులు అతుల్,అంకుర్, నటేశాన్,గోవింద రాజు,సంతోష్, రజో,అన్షుమన్,సోమేష్, సీనియర్ నాయకులు సురేష్, రాజు,స్థానిక నేతలు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి ఊరెళ్తున్నారా

**ప్రజలారా జరభద్రం:ఎస్ఐ రవి కుమార్**



**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 11 (వార్తాప్రభ ప్రతినిధి)**చుంచుపల్లి : చుంచుపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకి విజ్ఞప్తి సంక్రాంతికి పండుగాకి ఊరెళ్లేవారు తమ అడ్రస్, ఫోన్ నంబర్ చుంచుపల్లి పోలీస్ స్టేషన్లో ఇవ్వండి ఇంటి తాళాలు పూలకుండీలు, షూ రాక్స్, డోర్ మ్యాట్స్ కింద పెట్టకండి ఇంటి తాళాలు, విలువైన వస్తువులను మీ వెంటే తీసుకెళ్లండి వాహనాలను రోడ్డు బయట కాకుండా.. ఇంటి ఆవరణలో పార్క్ చేయండి వాహనాల డిక్కీల్లో విలువైన వస్తువులను పెట్టకండి పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి ఇంటి డోర్కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోండి సీసీ కెమెరాలను ఆన్లైన్లో లో ఎప్పటికప్పుడు చూసుకుంటూ ఉండండి డీవీర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశంలో పెట్టుకోండి ఊరెళ్తున్న విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయొద్దు కొత్త వ్యక్తుల కదలికలపై (100) డయల్ చేసి సమాచారమివ్వండి పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం సులభం అని చుంచుపల్లి ఎస్ఐ రవి కుమార్ తెలిపారు

# ఎడిటోరియల్

## యనమల రిటైర్మెంట్ కంఫర్మ్ ?

టీడీపీలో పునాదుల నుంచి ఉన్న నాయకుడు యనమల రామక్రిష్ణుడు. ఆయన టీడీపీ అధినేత చంద్రబాబుకు ఎంత సన్నిహితులో అందరికీ తెలిసిన విషయమే. ఆయన రాజకీయ మేధావిగా గుర్తింపు పొందారు. ఆయన ఆర్థిక మంత్రిగా టీడీపీలో రికార్డు సృష్టించారు. ఇక స్పీకర్ గా ఆయనకు మంచి పేరుంది. ఆయన ఇచ్చిన రూలింగ్స్ కూడా ఇప్పటికీ సంప్రదాయాలుగా కొనసాగుతున్నాయి. తెలుగుదేశం పార్టీకి పొలిట్ బ్యూరోలో పెద్ద తలకాయగా ఉన్న యనమల రామకృష్ణుడు రాజకీయ జీవితం 42 ఏళ్ళు పై దాటింది. ఈ సుదీర్ఘమైన రాజకీయ జీవితంలో అయన ఎపుడూ పదవిలో లేకుండా ఖాళీగా ఉన్నది బహు తక్కువ. ఆయన అనేక సార్లు అసెంబ్లీకి అలాగే రెండు సార్లు శాసనమండలికి ఎన్నిక అయ్యారు. అటువంటి యనమల రాజకీయం మార్చి 30తో ముగియబోతోందా అన్న చర్చ అయితే ఉంది. ఆయన ఈ మార్చి 30తో శాసనమండలి నుంచి ఎమ్మెల్సీగా రిటైర్ కాబోతున్నారు. మళ్లీ ఆయనకు అక్కడ బెర్త్ ఉంటుందా అంటే అది కూడా చెప్పలేని పరిస్థితి ఉంది. ఇక 2026లో రాజ్యసభ సీట్లు ఖాళీ అవుతున్నాయి. అందులో కూడా ఆయనకు ఒక చోటు ఉంటుందా అంటే అది కూడా డౌటే అంటున్నారు. మొత్తానికి చూస్తే టీడీపీని దశాబ్దాల పాటు శాసించి పెద్ద నాయకుడిగా ఉన్న యనమల రాజకీయ జీవితం ఇలా అనుహ్యంగా ఆగిపోతుందా అంటే పరిణామాలు అలాగే ఉన్నాయి. ఆయన ఇటీవల కాకినాడ పోర్ట్ గురించి మాట్లాడుతూ బీసీలకు అన్యాయం అని కొన్ని కీలక కులాలను ప్రస్తావించడంతో ఆయన బాబుకు రాసిన బహిరంగ లేఖ కూడా సంచలనం అయింది. దాంతో నాటి నుంది అధినాయకత్వంతో ఆయనకు గ్యాప్ అయితే వచ్చింది అని అంటున్నారు. దాంతో పాటుగా మరో ప్రచారం కూడా ఉంది. అదేంటి అంటే అధినేత చంద్రబాబు అపాయింట్మెంట్ ఆయనకు దొరకడం లేదని. యనమల పార్టీకి ఇరుకున పెట్టే విధంగా లేఖ రాశారు అన్నది కూడా ఉందిట. దాంతో పాటు హై కమాండ్ కి యనమలకు మధ్య గ్యాప్ వచ్చింది అన్నది గ్రహించిన గోదావరి జిల్లా నాయకులు కూడా ఆయనకు దూరంగా జరుగుతున్నారుట. ఈ మొత్తం పరిణామాలను చూస్తే కనుక యనమల రాజకీయ జీవితానికి పెద్ద ఫుల్ స్టాప్ పడబోతోంది అని అంటున్నారు. యనమలకు పార్టీ ఎంతో గౌరవం ఇచ్చిందని ఆయనతో పాటు ఆయన కుటుంబ సభ్యులకు పదవులు ఇచ్చామని అయినా ఆయన హై కమాండ్ కి ఇబ్బంది పెట్టేలా ఇటీవల లేఖ రాయడం వల్లనే ఈ పరిస్థితి వచ్చింది అని అంటున్నారు. ఈ మొత్తం విషయాలను గమనిస్తే కనుక యనమలకు ఇక రిటైర్మెంట్ ఖరారు అనే అంటున్నారు. అయితే యనమల ఇంతటి సుదీర్ఘ రాజకీయ జీవితంలో పార్లమెంట్ కి ఒకసారి అయినా వెళ్ళాలని అనుకున్నారు. అది కూడా రాజ్యసభ సభ్యునిగా చేయాలని అనుకున్నారు. అయితే అది ఇపుడు నెరవేర అవకాశాలు లేవని అంటున్నారు. మొత్తానికి చూస్తే ఈ సీనియర్ లీడర్ కి ఇక రెస్ట్ అనే అంటున్నారు. చూడాలి మరి ఇందులో నిజానిజాలు ఎంత వరకూ ఉన్నాయో.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట జనవరి 11 (వార్తప్రభ)**పట్టణం తొర్రగుంటపాలెం నకు చెందిన దెందుకూరి సతీష్ 89,519 . ఆర్టీసీ కాలనీకి చెందిన ముద్ర శ్రీహరి 50,250 . పెనుగంచిప్రోలు మండలం కొనకంచి గ్రామానికి చెందిన బొల్లెపోగు జస్మిక 30,843 . జగ్గయ్యపేట మండలం అగ్రహారం గ్రామానికి చెందిన తేలుకుంట్ల ఐతంరాజు 51,250 సీఎం సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వారి నివాసంలో బాధితు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ. అత్యవసర పరిస్థితుల్లో ఉండి వైద్యం చేయించుకోలేని వారికి చేయూతనిస్తూ, వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న అభాగ్యుల జీవితాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి వెలుగులు నింపుతుందని, అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజలకు మేలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి మన చంద్రన్న అడిగిన వెంటనే అపన్న హస్తం అందేలా చర్యలు తీసుకుంటున్నారని, ఆర్థిక స్తోమత లేని అనేకమందికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. లబ్ధిదారులు అందరూ కూటమి ప్రభుత్వం చేసిన సహాయాన్ని గుర్తించాలని అన్నారు. కష్టాలలో మనకు తోడుగా ఉన్న వారిని మర్చిపోకూడదని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతో మందికి సహాయం అందుతుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని అన్నారు. అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిధులు మంజూరు చేసిన సీఎం చంద్రబాబు నాయుడు కి, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉండాలోయ్! జీవితము

రాలలాగ గట్టిగా
పూలలాగ తావిగా
ఉండాలోయ్! జీవితము
పాలలాగ తెల్లగా
పాటలాగ హాయిగా
ఊటలాగ తీయగా
ఉండాలోయ్! జీవితము
కోటలాగ గొప్పగా
నవ్వులాగ సొగసుగా
గువ్వలాగ స్వేచ్ఛగా
ఉండాలోయ్! జీవితము
దివ్వెలాగ కాంతిగా
వెన్నలాగ మృదువుగా
వెన్నెల్లా చల్లగా
ఉండాలోయ్! జీవితము
వెన్నెముకలా బిగుతుగా
మొక్కలాగ ఒద్దికగా
ఉక్కులాగ దృఢంగా




ఉండాలోయ్! జీవితము
చుక్కల్లాగ చక్కగా

**గద్వాల సోమన్న ,**
9966414680

# కలెక్టరేట్ లో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు







**మచిలిపట్నం జనవరి 11 (వార్తాప్రభ ప్రతినిధి)**నగరంలోని కలెక్టరేట్లో స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలు ఆ శాఖ ఇంచార్జ్ అధికారి ఫణి ధూర్జటి ఇతర అధికారులతో కలిసి వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి తరం స్వాతంత్ర్య సమరయోధుడుగా పేరుగాంచిన వడ్డే ఓబన్న స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి సైనిక అధ్యక్షుడిగా పని చేస్తూ, రైతులపై బ్రిటిష్ వారు విధించిన పన్నులకు వ్యతిరేకంగా 1845లో వడ్డే ఓబన్న నేతృత్వంలో ఉద్యమం కొనసాగిందని, ఈ ఉద్యమంలో వడ్డే ఓబన్న కీలక పాత్ర పోషించారన్నారు. తొలి నుండి వడ్డే ఓబన్న పేద రైతుల, గ్రామస్తుల హక్కులను కాపాడడానికి వారికి న్యాయం చేయాలని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ప్రతిఘటించి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం అనేక పోరాటాలు చేశారని కొనియాడారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకమైన పాత్రను పోషించి స్వరాజ్యం కోసం చేసిన కృషి చేసిన వ్యక్తిగా, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయన సాగించిన ఉద్యమ పోరాటం అందరూ గర్వించదగిన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, వడ్డెర సంఘ నాయకులు బత్తుల రామకృష్ణ, వేముల దుర్గారావు, కొంచెపు రాజేష్, శివరాత్రి నాగరాజు, బత్తుల దుర్గారావు, బోసు దుర్గారావు, గుంజ దుర్గారావు, బత్తుల వాణి , బత్తుల లక్ష్మి, బత్తుల అనురాధ, చల్లా జోషి, కుంచెపు రాజు, తురాక రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ హయాంలోనే హిందువులపై ముప్పేట దాడి

### తెలుగు యువత నాయకులు దాడి మురళీకృష్ణ



**విజయవాడ పశ్చిమ జనవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ హయాంలోనే హిందువులపై ముప్పేట దాడి జరిగిందని తెలుగు యువత నాయకులు దాడి మురళీకృష్ణ అన్నారు. కూటమినేతలతో కలిసి శనివారం భవానిపురం ఎన్డీయే కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి ఘటనపై రాజకీయాలు మానుకోవాలని మాజీమంత్రి వెలంపల్లి శ్రీనివాసరావుకు వైసీపీ నాయకులకు హితవు పలికారు. తిరుపతిలో చోటు చేసుకున్న ఘటన చాలా బాధాకరమని దురదృష్టవశాత్తు జరిగిన ఈ ఘటనను రాజకీయాలు ఆపాదించకూడదని అన్నారు. వైసీపీ హయాంలోనే అనేక దుర్ఘటనలు జరిగాయన్నారు. దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో రథానికి ఉన్న మూడు వెండి సింహాల ప్రతిమలు వైసీపీ హయాంలోనే దోపిడీకి గురయ్యాయి అన్నారు. అంతర్వేదిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దివ్య రథాన్ని తగలబెట్టింది వైసిపి వాళ్లేనన్నారు. పిఠాపురంలో వినాయకుడు, షిరిడి సాయిబాబా విగ్రహాలతో పాటు మరెన్నో దేవత విగ్రహాలను ధ్వంసం చేశారని రాష్ట్రవ్యాప్తంగా పదుల సంఖ్యలో ఆలయాలను తవ్వేశారని హుండీలు కొల్లగొట్టారని తెలిపారు. తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ఏపీ ప్రభుత్వం అందించిందని వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉందని గుర్తు చేశారు. దురదృష్టవశాత్తు జరిగిన తిరుపతి ఘటనను సాకుగా తీసుకొని అవాకులు, చవాకులు పేలితే వెలంపల్లికి , వైసిపి నాయకులకి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. జగన్ ఏలుబడిలో రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా హిందువులపై ముప్పేట దాడి జరిగిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో కూటమినేతలు వేంపలి గౌరీ శంకర్, సప్పా శ్రీనివాస్, పల్లె పోగు బుజ్జి, భాను శ్రీరామ్, మహేష్, షేక్ నాగూర్, మద్దుల గురునాథం, రమణ తదితరులు పాల్గొన్నారు.

# మనిషిని మేల్కొల్పేదే అసలైన కవిత్వం

### ● తల్లడిల్లే తల్లి వేరు పుస్తకావిష్కరణ సభలో సినీగేయ రచయిత రసరాజు

**విజయవాడ పశ్చిమ జనవరి 11 (వార్తా ప్రభ ప్రతినిధి)**మనిషిని మేల్కొల్పేదే అసలైన కవిత్వం అన్నారు. సుపసిద్ధ సిని గేయ రచయిత రసరాజు. శనివారం సాయంత్రం నాలుగు గంటలకు 35వ విజయవాడ పుస్తకం మహోత్సవం చెరుకూరు రామోజీరావు సాహిత్య వేదికపై నవ మల్లెతీగ మాసపత్రిక నిర్వహణలో సరికొండ నరసింహారాజు రచించిన తల్లడిల్లే తల్లి వేరు పుస్తకావిష్కరణ సభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా, ఆవిష్కర్తగా విచ్చేసిన రసరాజు పుస్తకాన్ని ఆవిష్కరించిన తర్వాత మాట్లాడుతూ.. కవి ఒక వాక్యానికి జన్మనిచ్చేందుచేందుకు పునర్జన్మనెత్తుతాడని అన్నారు. పుస్తకాన్ని సమీక్షిస్తూ డాక్టర్ గుమ్మా సాంబశివరావు... నరసింహారాజు తన కవిత్వంలో తెలుగు భాషలో కొన్ని కొత్త పదబంధాలను కని పెట్టాడన్నారు. సభాధ్యక్షులు ఘంటా విజయ్ కుమార్ మాట్లాడుతూ... ఆధుని కవిత్వంలో సరికొండ ఒక కొత్త వాక్యం అన్నారు. విరసం బాధ్యులు అరసవల్లి కృష్ణ మాట్లాడుతూ.. నరసింహారాజున తన



కవిత్వంతో సమాజంలో ఒక అరుణ పతాకం ఎగరేసారన్నారు. కార్యక్రమంలో పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ళ నారాయణరావు, రిటైర్డ్ తహసిల్దార్ కూరపాటి కోటంరాజు, మల్లెతీగ కలిమిశ్రీ పాల్గొన్నారు... కవి స్పందన తెలియజేస్తూ సరికొండ నరసింహారాజు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**విజయవాడ పశ్చిమ జనవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి 49వ డివిజన్ లో పర్యటించారు. కృపానందం వీధి కొండ ప్రాంతంలో ఇటీవల వర్షాలకు కూలిన రిటైనింగ్ వాల్ ను పరిశీలించారు. రిటైనింగ్ వాల్ ను పునరుద్ధరించాలని స్థానికులు తెలపగా నిధులు మంజూరు పరిశీలనలో ఉందని ఆమోదం పొందగానే రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టి త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. చిలకా మార్తమ్మ వీధిలోని వాటర్ ట్యాంక్ పరిసరాలలో అపరిశుభ్ర వాతావరణం నెలకొని ఉందని చెత్తను తొలగించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ కృష్ణ ను ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణలో లోపం తలెత్తకుండా పరిసర ప్రాంతాలను శుభ్రపరచాలన్నారు. 49వ డివిజన్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరారు. 12000 మంది జనాభా ఉన్న 49వ డివిజన్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుబాటులో లేకపోవడంతో వాగు సెంటర్ కొండ ప్రాంతంలో ఉన్న ఆరోగ్య కేంద్రానికి వెళ్లలేక అనేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నామని స్థానికులు తెలిపారు. పశ్చిమలో విద్య, వైద్యం మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రత్యేక దృష్టి సారించారన్నారు .అతి త్వరలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అదేవిధంగా ఫ్రైజర్ పేట లో స్థానికులకు అందుబాటులో ఉండవలసిన సచివాలయం 55వ డివిజన్ పరిధిలో ఉండటంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని



సచివాలయాన్ని 49వ డివిజన్ పరిధిలోకి తేవాలని స్థానికులు కోరగా సంబంధింత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి నిరంతరం కృషి చేస్తున్నారని ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు. కూటమినేతలు కొంపల్లి శ్రీనివాస్, కత్తి డేవిడ్, కె విక్టోరియా, పుట్ల గోపాలం, బి సామ్యూల్, బేసు శ్రీనివాస్, కుమార్ దాస్, డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎంని రాష్ట్ర సీఎంగా చేయడమే లక్ష్యం

**హిందూపురం:జనవరి 11 (వార్తాప్రభ ప్రతినిధి)**చిలమత్తూరు మండలనికి నూతనంగా వైసీపీ కన్వీనర్ గా రామకృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. స్థానికంగా శనివారం ఆయన మాట్లాడుతూమాజీ సీఎం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు



# కష్టం తోనే విజయం సాధ్యం- ఎమ్ ఎన్ ఆర్,"



**రెడ్డిగూడెం జనవరి 11 (వార్తాప్రభ ప్రతినిధి)** విజయం సాధించాలంటే కష్టపడటమే ముఖ్యం. చదువు విద్యార్థుల లక్ష్యానికి మొదటి అడుగు," అని నాగేశ్వర రెడ్డి అన్నారు .రెడ్డిగూడెం మండలం మద్దుల పర్వ లో జరిగిన చదువు వెలుగు కార్యక్రమం లో ఎమ్ ఎన్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు. నాగేశ్వర రెడ్డి పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ను ఉద్దేశించి మాట్లాడారు. ఈ మాటలు విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయి, కష్టపడి చదువుకునే వారి స్వప్నాలను సాకారం చేసుకోవడానికి నాగేశ్వరరెడ్డి మాటలు విద్యార్థులకు నమ్మకం కల్పిస్తాయి అని అన్నారు. జీవితంలో చదువు ముఖ్యమని చదువు ద్వారా ఉన్నత వ్యక్తులుగా మారవచ్చని సమాజంలో గౌరవ మర్యాదలు వస్తాయని బంగారు భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని నాగేశ్వర రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపి నాయకులు పైడమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, యూ టీ ఎఫ్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రెండోవ రోజుకి చేరిన తడి పొడి చెత్త వ్యాన్ డ్రైవర్ల సమ్మె




**పెనమలూరు జనవరి 11 వార్త ప్రభ** తాడిగడప మున్సిపాలిటీలో తడి పొడి చెత్త సేకరించే వ్యాన్ డ్రైవర్ల సమ్మె రెండో రోజు చేరుకుంది. పోరంకి లో మున్సిపల్ కమిషనర్ ఆఫీస్ దగ్గర నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి పెనమలూరు మండలం సిఐటియు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ పండగ ముందు జీతాలు వేస్తానని చెప్పి వేయకుండా కార్మికుల్ని రోడ్డుపాలు చేసిన కాంట్రాక్టు మీద చర్యలు తీసుకోవాలని, అలాగే సమస్యల పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్ గౌరవనీయులు శాసనసభ్యులు బోడె ప్రసాద్ కూడా ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకొని కార్మికుల కుటుంబాలకి న్యాయం చేయాల్సిందిగా సిఐటియు తరుపున కోరుతున్నామని అన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే మండలంలో ఉన్న మిగతా కార్మికులు కూడా కూడగట్టి 16 తారీకు నుంచి సమ్మెను ఉధృతం చేస్తామని తెలిపారు. అధికారులు డిమాండ్ లను త్వరగా పయిష్కరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో తడి పొడి చెత్త వ్యాన్ డ్రైవర్ల సిఐటియు అధ్యక్షులు. ఎస్. నరసింహారావు,సిఐటియు కార్యదర్శి. శ్రీహరి, సూర్యనారాయణ, మస్తాన్వలి,సిఐటి నాయకులు. రవికుమార్, రాంబాబు, పెద్ద ఎత్తున వాన్ డ్రైవర్లు కార్మికులుపాల్గొన్నారు.

## షా బుఖారి బాబా ఉరుసునకు షేక్ గయాసుద్దీన్ (ఐజా) లక్ష రూపాయలు విరాళం



**విజయవాడ పశ్చిమ జనవరి 11:(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇబ్రహీంపట్నం లోని బి కాలనీ వద్ద ఉన్న షా బుఖారి బాబా దర్గా ఉరుసు సందర్భంగా ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాసుద్దీన్ (ఐజా) ఉరుసు ఉత్సవాల కోసం లక్ష రూపాయల విరాళాన్ని అల్తాఫ్ బాబా కు అందజేశారు. ఈ సందర్భంగా గయాసుద్దీన్ మాట్లాడుతూ ప్రతి ఏటా షా బుఖారీ బాబా ఉరుసు ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తుండటం అభినందనీయమని అన్నారు. ఎంతో మహిమాన్వితులైన షా బుఖారీ బాబా ఉరుసు ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు షేక్ ఇస్మాయిల్, అబ్దుల్ మన్నాన్, ఫిరోజ్ ఖాన్, మహబూబ్ ఖాజా, బడాఖాన్ ఫారూఖ్ తదితరులు, ఐజా గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## ఓలా ఎలక్ట్రికల్ స్కూటర్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరావు



**జగ్గయ్యపేట జనవరి 11 (వార్తప్రభ)**పట్టణం కోదాడ రోడ్డులో కసాం షాపింగ్ మాల్ ఎదురుగా రిటైర్డ్ ఏఎస్ఐ సాయి శంకర్ బాబు కుమారుడు మణికంఠ నూతనంగా ఏర్పాటు చేసిన ఓలా ఎలక్ట్రికల్ స్కూటర్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు మరియు వైఎస్ఆర్ సీపీ నాయకులు.

# గుణదల మేరీ మాత ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాము

- విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)





**విజయవాడ పశ్చిమ జనవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కలెక్టర్ కార్యాలయంలో గుణదల చర్చ్ కౌన్సిల్ సభ్యులతో శనివారం సమావేశం జరిగింది.సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, సిపి రాజశేఖర్ బాబు పాల్గొన్నారు.గుణదల మేరీమాత ఉత్సవాలు దేశంలో తమిళనాడు నాగపట్నంలో, విజయవాడ లో మాత్రమే జరుగుతాయని...ఫిబ్రవరి 9, 10, 11 తేదీల్లో జరిగే ఈ ఉత్సవాలు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపడతాము. ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. గుణదల మేరీమాత ఉత్సవాల సందర్భంగా చర్చ్ కౌన్సిల్ సభ్యులతో శనివారం కలెక్టర్ కార్యాలయంలోని పింగళి వెంకయ్య హాల్ నందు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ , సిపి రాజశేఖర్ బాబులతోపాటు ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ లక్ష్మీశ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించుకున్నారు. పది లక్షల మంది పైగా భక్తులు వస్తారని కాబట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోస్తు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో చర్చ్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఎన్.విజయరాజు మాట్లాడుతూ కొండపైకి వచ్చే రహదారిలో ఆక్రమణలు ఎక్కువగా వున్నాయని వాటిని తొలగించాలని, అలాగే నిత్యం విజయవాడ బస్టాండ్ నుంచి, రైల్వే స్టేషన్ నుంచి గుణదల చర్చికి మినీ బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్ ఆగడాలు ఎక్కువగా వున్నాయని వారిని అరికట్టడానికి ఆలయ ప్రాంగణంలో పోలీస్ అవుట్ పోస్ట్ స్టేషన్ ఏర్పాటు చేయాలని అడిగారు. అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గుణదల మేరీమాత ఉత్సవాలకు సంబంధించి ఇలాంటి రివ్యూ మీటింగ్ చర్చ్ కౌన్సిల్ సభ్యులతో జరగటం ఇదే మొదటి సారి అన్నారు. ప్రభుత్వ పరంగా ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అన్నివిధాలు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రస్తుతానికి తాత్కలిక పనులు చేపట్టి...ఉత్సవాల అనంతరం పర్మినెంట్ పనుల దృష్టి సారిస్తామన్నారు.కలెక్టర్ లక్ష్మి శా మాట్లాడుతూ మున్సిపల్ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుణదల చర్చి ప్రెసిడెంట్ నువ్వుల విజయబాబు, వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి జోసెప్ బాట్టిస్తా, కోశాధికారి గోలి విజయానంద్ జోసెప్ , సభ్యులు జి.రవి కుమార్, పిల్లి చిరస్తు దాసు, సేవ అబ్రహం, దాసరి సిల్వ ప్రసాద్, బండి జయరాజు, జి. బాల బాబుజీ, సి.అరుణ కుమారి, జి.యేసు దీవెనమ్మ లతోపాటు ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ,టిడిపి దళిత నాయకులు నందిపాటి దేవానంద్, ఇత్తడి విక్టర్ చార్లెస్, ఊర్ల మోహనరావు, చాట్ల రాజశేఖర్, పరిసపోగు రాజేష్, సంకె విశ్వనాథం పాల్గొన్నారు..

## విద్యార్థులకు సాంప్రదాయం సంస్కృతి నేర్పాలి

- సెయింట్ జేవియర్ స్కూల్ సెక్రెటరీ ప్రవీణ
- సెండ్ జేవియర్ స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**ఇబ్రహీంపట్నం జనవరి 11(వార్తా ప్రభ ప్రతినిధి):-** స్థానిక సెయింట్ జేవియర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సంక్రాంతి పండుగని పురస్కరించుకొని సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలకు ముఖ్య అతిథులుగా ఫిజియోథెరపీ డాక్టర్ గౌతమి మరియు స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ ప్రవీణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు మరియు వారి తల్లులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. సంక్రాంతి పండుగ ప్రత్యేకతను వివరిస్తూ వేసిన ముగ్గు ప్రత్యేక ఆకర్షణికంగా నిలిచింది. అనంతరం భోగి మంటలు,పిల్లలకు భోగి పళ్ళు, గంగిరెద్దుల విన్యాసాలు, కోడి పందాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలను ఉట్టిపడేలా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రవీణ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు సంస్కృతి సాంప్రదాయాలు తెలిసే విధంగా విజయ బోధన చేయాలని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా వారికి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. స్కూల్ ప్రిన్సిపల్ వాణి మాట్లాడుతూ తమ పాఠశాలలో ఒత్తిడితో కూడిన విద్య కాకుండా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేయడం ప్రత్యేకత అని, సంస్కృతి సంప్రదాయాలు తెలిసే విధంగా స్కూల్లో కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని తెలిపారు. ముగ్గుల పోటీలలో ఎం నాగలక్ష్మి మొదటి బహుమతిని గెలుచుకున్నారు. అనంతరం ముగ్గుల పోటీలో చేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇంచార్జ్ సురేష్, ఇతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం లో వేసిన సిమెంట్ రోడ్డు ఈ ప్రభుత్వం లో వేసిన రోడ్డుకు తేడా చెప్పు..?

సర్పంచ్ ని అడిగిన ఎమ్మెల్యే



**పెనుగంచిప్రోలు, జనవరి 11( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు లో కొత్తగా వేసిన సిమెంట్ రెడ్డు ప్రారం బొత్స వానికి శనివారం వచ్చిన ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య సిమెంటు రోడ్డు గురించి గత ప్రభుత్వంలో రోడ్డు ఎలాగుంది కూటమి ప్రభుత్వంలో రోడ్డు ఎలాగ ఉందని పెనుగంచిప్రోలు సర్పంచ్ వేల్పుల పద్మ కుమారికి ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య వివరించారు

## ' నేడు (ఆదివారం) ఎస్ .హెచ్. ఓ లో రెటి నోపతి ఉచిత పరీక్ష- వైద్య సలహా శిబిరం"

**విజయవాడ పశ్చిమ జనవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా ప్రతినెల రెండవ ఆదివారం గుంటూరు లో నిర్వహిస్తున్న స్పెషలిస్టుల ఉచిత వైద్య శిబిరంలలో భాగంగా ఈనెల 12వ తేదీ ఆదివారం "రెటి నోపతి ఉచిత పరీక్ష- వైద్య సలహా శిబిరం- శాస్త్రీయ అవగాహన సభ "నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థల అధ్యక్షులు డాక్టర్ టి. సేవకుమార్ ,పావులూరి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు .ఆదివారం ఉదయం 8గంటల నుండి 12గంటల వరకు2/1 బ్రాడీపేట లోని ఎస్. హెచ్. ఓ .భవనంలో నిర్వహించే ఈ ఉచిత వైద్య శిబిరం -శాస్త్రీయ అవగాహన సభలో నేత్ర వైద్యులు డాక్టర్ జి.శివాని ప్రసంగించి, వైద్య సలహాలు అందజేస్తారన్నారు. ఈ సదవకాశాన్ని అధిక రక్తపోటు ,మధుమేహం బాధితులు ,ప్రజలు వినియోగించుకోవాల్సిందిగా వారు ఆ ప్రకటనలో కోరారు.

## ముదిగుబ్బలో రోడ్డుపై మురుగునీరు.. ప్రజల ఇబ్బందులు

**ముదిగుబ్బ జనవరి 11 (వార్తాప్రభ ప్రతినిధి)**ముదిగుబ్బ పట్టణంలోని ఆర్ అండ్ బి రోడ్డులో శనివారం రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తూ ఉండడంతో పట్టణ ప్రజలు అటుగా శివాలయం వెళ్లే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్ అండ్ బి రోడ్డులో ఒక భవన నిర్మాణ యజమాని తన ఇంటిలోని మురుగునీరున్నంతా రోడ్డుపై వదిలి వేయడంతో రోడ్డంతా అపరిశుభ్రంగా మారింది.

## కే బి ఎన్ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో సందడిగా సంక్రాంతి సంబరాలు







**విజయవాడ పశ్చిమ జనవరి 11, (వార్తా ప్రభ ప్రతినిధి)**ముచ్చటైన ముగ్గులు, సరదా గాలిపటాలు, ఉత్సాహంగా సాగే కోలాట ప్రదర్శనలతో విద్యార్థినీ విద్యార్థులు సందడి చేసారు. వాసవి క్లబ్, యుజిసి ఉమెన్ స్టడీస్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యాన కెబిఎన్ కళాశాలలో శనివారం సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి అని, గ్రామీణ జీవితాలతో ఈ పండుగ ఎంతో అనుబంధాన్ని పెనవేసుకుందన్నారు. సరదాలు, సందడితో పాటు గొప్పదైన ఖగోళ విజ్ఞానం కూడా సంక్రాంతి పండుగలో దాగుందన్నారు. కమిటీ సభ్యులు బి.వి.బాలకోటేశ్వరరావు పోటీలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు కొప్పురావూరి రజిని, సాధు దుర్గాదేవి, ప్రధాన కార్యదర్శి టి చంద్రశేఖర్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఎం. శారద ముగ్గులు, గాలిపటాల పోటీల విజేతలకు అతిథులు బహుమతులు అందించారు. హిందూ హై స్కూల్స్ కమిటీ పాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ పి.ఎల్.రమేష్, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు కూడా పాల్గొన్నారు.

## ఇక నగర వాసులకు వింత వింత అనుభూతులే

నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాశ్మీర్ జలకన్య ఎక్స్పో 25 ప్రారంభించిన విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని)





**విజయవాడ పశ్చిమ జనవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగర ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకు వినూత్న ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని ఎమ్ పి కేశినేని శివనాథ్ (చిన్ని) పేర్కొన్నారు. పిల్లలకు విజ్ఞానాన్ని కల్పించే విధంగా ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన నిర్వాకులకు సూచించారు. నగరంలోని సితార సెంటర్ సమీపంలో లేబర్ కాలనీలో గ్రౌండ్స్ లో కాశ్మీర్ జలకన్య 2025 ఎక్స్పోను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విజయవాడ పార్లమెంట్ సభ్యులు ఎంపీ కేసినేని శివనా చిన్ని కార్పొరేటర్లు పార్టీ నేతలతో కలిసి ఎగ్జిబిషన్లో లాంఛనంగా ప్రారంభించారుఅనంతరం ఎగ్జిబిషన్లో ఏర్పాటుచేసిన కాశ్మీర్ అందాలతో పాటు జలకన్యల అద్భుత విన్యాసాలను తిలకించి ఔరా అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో ఎంపీ కేసినేని చిన్ని మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పశ్చిమ నియోజకవర్గంలో మెగా డ్రోన్ షో, సీప్ లైన్ ను వంటి కార్యక్రమాలు ప్రారంభించి పశ్చిమ నియోజకవర్గానికి వన్నె తెచ్చారనీ అన్నారు. అటువంటి పశ్చిమ నియోజకవర్గంలో అత్యద్భుతమైన ఎగ్జిబిషన్లో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఈ ఎగ్జిబిషన్ కాశ్మీర్ సోయగాలతో పాటు గుహల సౌందర్యాన్ని కళ్ళకు కట్టిన విధంగా అబ్బుర పరుస్తుందని పేర్కొన్నారు.. ఈ ఎగ్జిబిషన్ చిన్న పెద్ద తేడా లేకుండా కనువిందు చేస్తుందని తెలిపారు.అనంతరం టిడిపి నాయకులు నాగుల్ మీరా మాట్లడరు... టిడిపి ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఆహ్లాదాన్ని కలిగించే ఎగ్జిబిషన్ వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు.అనంతరం మైలవరం రత్నకుమారి మాట్లాడుతూ... పశ్చిమ నియోజకవర్గం లో ఇటువంటి ఎగ్జిబిషన్ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎగ్జిబిషన్ ప్రతి ఒక్కరిని ఆహ్లాదపరుస్తుందని, ప్రతి ఒక్కరు ఎగ్జిబిషన్ వీక్షించి ఆనందించాలని కోరారు.తదనంతరం నిర్వాహకులు రాజా రెడ్డి, కోటి రెడ్డి, షన్మి ఖాన్, అడపా ప్రభాకర్ తదితరులుమాట్లాడుతూ... ఎగ్జిబిషన్ లో కనీవినీ ఎరుగని రీతిలో సరి కొత్త ప్రపంచాన్ని పరిచయం చేసే జలకన్య ఎగ్జిబిషన్ అందరికీ ఆహ్వానం పలుకుతుందన్నారు . .అంతే కాకుండా జెయింట్ వీల్, కొలంబస్, టోరాటోరా, బ్రేక్ డ్యాన్స్, చిన్న పిల్లల ఆటవస్తువులు ఈ ఎగ్జిబిషన్ లో ప్రత్యేకఆకర్షణగా నిలుస్తూ ఇటు చిన్నారులు, అటు పెద్దవారికి ఆహ్లాదంతో పాటూ ఆనందాన్ని పంచుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు.నగర వాసులు తప్పక ఎగ్జిబిషన్ ను సందర్శించాలని కోరారు.

## వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



**జగ్గయ్యపేట జనవరి 11 (వార్తప్రభ)**పట్టణం లో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు శనివారం తొలి స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా నియోజకవర్గ వడ్డెర సామాజిక వర్గ నేతలు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్ని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు.ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆనాటి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి ముప్పు తిప్పలు పెట్టించినా తొలి స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న అని గుర్తు చేశారు.ఆయన నామస్వరంగా గుర్తుగా జనవరి 11వ తేదీన వడ్డే ఓబన్న జయంతి వేడుకలు జరుపుకుంటారు.ఊయ్యాలవాడ నరసింహారెడ్డికి సర్వ సైన్యాధిపతిగా పనిచేసీ ప్రజలకు ఎంతో సహాయపడ్డాడు. వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ. భారత స్వతంత్ర ఉద్యమంలో ఒక ఘనణీయమైన పాత్రను పోషించిన ముఖ్యమైన వ్యక్తి , ఆయన స్వరాజ్యం కోసం చేసిన కృషి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగించిన ఉద్యమం యువత ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, రాష్ట్ర మైనింగ్ మాజీ డైరెక్టర్ బత్తుల రామారావు, రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షుడు మార్కపుడి గాంధీ, వైస్ చైర్మన్ పటాన్ ఫిరోజ్ ఖాన్, ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు దేరంగుల శీను, గుంజా హుస్సేన్, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠరావు, జిల్లా కార్యదర్శి వేముల మల్లేశ్వరరావు, ఎస్టీ సెల్ నాయకులు బద్దు నాయక్, మాజీ మార్కెట్ డైరెక్టర్ నరసింహారెడ్డి, మన్నెప్పారావు, వేముల విజయ్, బాబు, వినోద్ కుమార్, గోగుల వెంకయ్య, గొట్టిపాల సురేష్, కార్యకర్తలు, వివిధ గ్రామస్థాయి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్యనగర్ లో 9.5 లక్షలతో సిసి రోడ్లు పనులు పూర్తి

పనులను పరిశీలించిన టిడిపి నాయకులు మైలవరపు కృష్ణ



**విజయవాడ పశ్చిమ, జనవరి 11: (వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక 45వ డివిజన్ లోని ఏకలవ్య నగర్ లో 9.5 లక్షల రూపాయలు వ్యయం తో పూర్తిచేసిన రెండు సిమెంట్ రోడ్ల పనులను శనివారం 45వ డివిజన్ తెలుగుదేశం నాయకులు కృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా మైలవరపు కృష్ణ మాట్లాడుతూ పశ్చిమ శాసనసభ్యులు వై సుజనా చౌదరి, విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్ మార్గదర్శకత్వంలో 45 వ డివిజన్లో అవసరమైన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో ఐదు రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ బుచ్చిబాబు, శానిటరీ మేస్త్రి రామిరెడ్డి, కాంట్రాక్టర్ ప్రసాద్, శివ, అబ్రహం , లింగయ్య,అశోక్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## కాశీ విశ్వేశ్వరుని సేవలో మల్లాది విష్ణు



**విజయవాడ పశ్చిమ జనవరి 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గవర్నర్ పేటలోని అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానాన్ని శనివారం వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ముక్కంటికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కైలాసనాథునికి సుగంధద్రవ్యాలతో అభిషేకం చేశారు. ఓంకార స్వరూపుడైన శంకరుని ధ్యానిస్తే కష్టాలన్నీ తొలగిపోయి.. సకల శుభాలు కలుగుతాయని మల్లాది విష్ణు తెలిపారు. ఆ శివయ్య చల్లని చూపు నియోజకవర్గ ప్రజలపైన, వైఎస్ జగన్మోహన్ రెడ్డిపైన ఎల్లవేళలా ఉండాలని కాంక్షించారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## కోడి పందేలు, జూదం ఆడితే చట్టపర్యమైన చర్యలు తప్పవు- సీఐ భీమా నాయక్




**కనిగిరి జనవరి 11 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని స్థానిక సీఐ కార్యాలయంలో శనివారం సీఐ ఎం భీమా నాయక్ సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ భీమా నాయక్ మాట్లాడుతూ పామూరు సర్కిల్ పరిధిలో ఎవరైనా సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు నిర్వహిస్తే, జూదం ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో సాంప్రదాయ క్రీడలైన కబడ్డీ, ఖోఖో, క్రికెట్ నిర్వహించుకోవాలని , సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో, ఆనందోత్సవాలతో జరుపుకోవాలని సీఐ భీమా నాయక్ కోరారు.

## 'ఆహార ఉత్పత్తుల్లో కచ్చితమైన ప్రమాణాలు పాటించాల్సిందే



**విజయవాడ, జనవరి 11 (వార్తాప్రభ ప్రతినిధి)**ఆహార ఉత్పత్తుల ప్రమాణాలను కచ్చితంగా పాటించాల్సిందేనని.. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శనివారం ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తమ ఉత్పత్తులు అత్యంత నాణ్యంగా ఉండేలా చూసుకోవాల్సిందేనన్నారు. పండగ వేళ ఆహార భద్రత అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. తనిఖీల్లో సేకరించిన నమూనాల్లో ఏమైనా కల్తీగానీ, నాణ్యతాలోపంగానీ ఉంటే తదనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆహార భద్రత, ప్రమాణాల చట్టం - 2006 పటిష్ట అమలుకు వివిధ శాఖల సమన్వయంతో కృషిచేయడం జరుగుతుందన్నారు. ఆహార భద్రత కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు.. శనివారం విజయవాడలోని వివిధ స్వీట్‌షాపులు, బేకరీల్లో తనిఖీలు నిర్వహించినట్లు జాయింట్ ఫుడ్ కంట్రోలర్ ఎన్.పూర్ణచంద్రరావు తెలిపారు. స్పెషల్ డ్రైవ్ చేపట్టి నమూనాలు సేకరించామని, వీటిని ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు. ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆహార భద్రత, ప్రమాణాల చట్టం - 2006లోని సెక్షన్-32 మేరకు వివిధ ఉత్పత్తులకు సంబంధించి కొల్లిస్ ఎంటర్‌ప్రైజెస్ (ఆటోనగర్), శ్రీ విజయ ట్రేడర్స్ స్వగృహ ఫుడ్స్ ( పున్నమ్మతోట), నవరంగ్ బేకరీ (గవర్నర్‌పేట), కాజూ హౌస్ (ఆటోనగర్), శ్రీ సాయిబాబా ఘీ స్వాట్స్ అండ్ హోమ్ ఫుడ్స్ (ఆటోనగర్)లకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ తనిఖీలు ఇకపైనా కొనసాగుతాయని ఆయన తెలిపారు.

# నిరుద్యోగ కళాకారులకు న్యాయం చేస్తాం

- మంత్రి జూపల్లి కృష్ణారావు
- కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులకు అండగా ఉంటుంది:
- టి యస్ యస్ చైర్మన్ - వెన్నెల గద్దర్







**హైదరాబాద్ జనవరి 11 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్రంలో గోస పడుతున్న నిరుద్యోగ కళాకారులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని ఇప్పుడున్న సాంస్కృత సారథి పరిది విస్తృతం చేసి అందరికీ న్యాయం జరిగేల చూస్తానని రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు, రవీంద్ర భారతి వేదికగా విధ్వంస జీవన విధానం - సాంస్కృతిక చైతన్యం అనే సదస్సును పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో ఆడి పాడి గోసపడ్డ నిరుద్యోగ కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి తగిన న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు, త్వరలో ఒక కమిటీని వేసి ఆ కమిటీ ద్వారా సూచనలు తీసుకొని ఉద్యోగాలు వచ్చేలా చేస్తానని ఆయన అన్నారు, కళాకారుల ఉపాధి కోసం ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని ఆయన హామీ ఇచ్చారు, ప్రపంచ చరిత్రలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ఎంతో ఖ్యాతి ఉందని, తెలంగాణ ఉద్యమం గొప్ప త్యాగదనుల ఉద్యమం అని ఆ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కవులు కళాకారులను కాపాడుకునే బాధ్యత ప్రభుత్వాలదని కావున త్వరలో కళాకారుల గురించి ప్రభుత్వంతో చర్చించి సానుకూల స్పందన వచ్చేలా చేస్తానని తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్ అన్నారు, ఓయూ జేఏసీ నేత కవి గాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ నిరుద్యోగ కళాకారులు ఉద్యోగాలు కావాలని కోరటం ప్రజాస్వామిక హక్కుని, నిరుద్యోగ కళాకారుల సంఘం తరఫున 720 మంది లిస్టును ప్రభుత్వానికి పంపించడం జరిగిందని వారికి ఉద్యోగాలు కల్పించి న్యాయం చేయాలని మంత్రిని కోరారు, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ చేస్తున్న సేవలను ఆయన అభినందించారు, కవి రచయిత ఉద్యమ నేత నేర్నాల కిషోర్ మాట్లాడుతూ, గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా నిరుద్యోగులకు అన్యాయం చేసిందని ఇగో అగో అని ఆశ చూపిస్తూ వారి జీవితాలతో ఆడుకుందని ఆవేదన వ్యక్తం చేశారు, టిపిసిసి సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కి పాటనై ఆటనై జీవిస్తున్నానని, కాంగ్రెస్ పార్టీకి తప్ప ఏ పార్టీకి పాట పాడలేదని, కళాకారుల జీవనస్థితిగతుల గురించి మంత్రికి విన్నవించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేతలు అనుమోజు వెంకటేష్ నకరికంటి కిరణ్, వివిధ ప్రజా సంఘాల నేతలు కవులు రచయితలు మరియు గజవెల్లి ప్రతాప్, పందిరి సైదులు, నకరికంటి చిరంజీవి, కొండ్ర కుమార్, పేరాల యాదగిరి, గ్యార యాకయ్య, సందమల్ల నరేష్, మట్టెడ కవిత, వరంగల్ రవి, పుష్ప, నర్మదా, శారద, శ్రీనివాస్ యాదవ్, పెన్నింటి దాసు, బాలు, సలీం,పుష్పలత, హైమద్, చిట్టిబాబు, సంపత్, పాట మహేష్,రాజశ్రీ, మెదక్ సత్తన్న,గోనెల సమ్మయ్య,ఎర్రవల్లి శ్రీనివాస్, ప్రసాద్, ఖమ్మం ఫక్రుద్దీన్, వెంకటేశ్వరరావు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## గోపికా గీతం
(తిరుప్పావై)



ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం

### ఇరవై ఏడవ పాశురం:

"కూడారై వెల్లుమ్ శీర్ గోవిన్దా ! ఉన్దన్నై
ప్పాడిప్పఱై కొణ్డుయామ్ పెఱుశెమ్మానమ్
నాడుపుగళుమ్ పరిశినాల్ నన్రాగ
చ్చూడగమే తోళ్ వళైయే,తోడే శెప్పూవే,
పాడగమే,యెన్రనైయ పల్ కలనుమ్ యామణివోమ్,
ఆడై యుడుప్పోమ్, అదన్ పిన్నే పాల్ శోఱు
మూడ నెయ్ పెయ్ దు ముళ్గవళివార
కూడి యిరున్దు కుళిర్ న్దేలోరెమ్బావాయ్."

**వివరణ:** ఓ యాదవ ధనపాల!మీకు శత్రువులుగా భావించే వారు కూడా తమ హృదయాలను గెలుచుకొని, మీ వశమై దాసులుగా మారేలా చేసేతమ నిస్వార్ధ ప్రేమకు ధన్యులు మేము.మిమ్ముని సేవించి, మీతో 'పఱై' అనే వాద్యాన్ని పొందడం మాకు అత్యంత ఘనత.మీ దివ్య అనుగ్రహంతో మాకు అందిన ఆ సన్మానంయాదవ వంశజులందరి గర్వానికి కారణమవుతుంది.తమకు అనుగ్రహింపబడిన మేము ప్రకాశవంతమైన ఆభరణాలను ధరించుదుము.కరకంకణాలు, భుజకీర్తులు, శ్రవణాభరణాలు, కర్ణపుష్పాలు, పాదాంగదాలు
మరియు మరెన్నో శోభాయమానమైన ఆభరణాలు మా రూపాన్ని తేజోవంతం చేస్తాయి.మేము మేలిమి చీరలను ధరించి, క్షీరాన్నంతో నెయ్యిని మిళితం చేసి,పరమానందంగా భుజించి, మనసు, శరీరం తాపములను తొలగించుకునేందుకు మీ అనుమతిని కోరుతున్నాము.మా వ్రతం మంగళప్రదంగా పూర్తయి, మేమంతా మీతో కలిసి ఆనందంగా కాలక్షేపం చేయగలగాలని ఆశిస్తున్నాము.ఓ గోవిందా! మమ్ములను అనుగ్రహించండి.

**సందేశం:** ఈ పాశురం భగవంతుని అనుగ్రహం పొందిన భక్తుల ఆనందం,ఆరాధనలో భక్తి, అందం, సంపూర్ణత ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. 1. భక్తులు భగవంతుని సేవలో ఆనందాన్ని పొందుతారు. 2. భగవంతుని అనుగ్రహం శారీరక మరియు మానసిక శాంతిని కలిగిస్తుంది. 3. దైవ భక్తితో భూషితమై భగవంతుని సేవలో పాల్గొనడం భక్తుల జీవితానికి సంపూర్ణతను ఇస్తుంది.

**భక్తుల పిలుపు:** "ఓ గోవిందా! మీ దివ్య అనుగ్రహంతో మమ్ములను కృపించండి, మా వ్రతం విజయవంతంగా పూర్తవ్వాలని ఆశీర్వదించండి."

ఆండాళ్ తిరువడిగలే శరణం

రచయిత - వై.ఎస్. యాదవ్,
చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.

# నేడు జర్నలిస్టులకు ఉచిత గుండె వైద్య పరీక్షలు

- సద్వినియోగం చేసుకోవాలని కోరిన టి యు డబ్ల్యూ జే జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు



**కూకట్ పల్లి, జనవరి11(వార్తాప్రభ)**జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు ఓ ప్రకటనలో తెలిపారు. బండారు అస్పత్రి ఆధ్వర్యంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుశ్రుత్ పర్యవేక్షణలో వైద్య శిబిరం జరుగుతుందన్నారు. ప్రస్తుత రోజుల్లో చాలామంది జర్నలిస్ట వృత్తిపరమైన ఒత్తిడిలకు లోనై గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత గుండె సంబంధిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉచితంగా ఈసీజీ, 2డి ఈకో,ఆర్ బి సి లతోపాటు అవసరమైన ఇతర వైద్య పరీక్షలను నిర్వహిస్తారని తెలిపారు. వివేకానంద నగర్ లోని బండారు ఆసుపత్రిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. జర్నలిస్టులు దీనిని సద్వినియోగం చేసుకొని వైద్య పరీక్షలను చేయించుకోవాలని కోరారు. ఈనెల 12వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుంది.

# మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం నళినమ్మ దంపతుల ఆధ్వర్యంలో రంగవల్లి పోటీలు



**కలువాయి జనవరి 11 (వార్తాప్రభ)** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలువాయి మండలంలోని కుల్లూరు గ్రామ పంచాయతీని దత్తత తీసుకున్నటువంటి మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం నళినమ్మ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా మూడు రోజుల పాటు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. శనివారం సంక్రాంతి పండుగ సందర్బంగా నిర్వహించిన టువటి ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి మాదాసు గంగాధరం నళినమ్మ దంపతుల చేతులమీదిగా ప్రధమ ద్వితీయ తృతీయ బహుమతులు అందచేశారు. అలాగే ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్నటువంటి అందరికీ కూడా బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన కళలను సాంప్రదాయాలను ఎవ్వరూ మరచిపోకూడదని తెలిపారు. అలాగే ఈ కార్యకమనికి విచ్చేసినటు వంటి ప్రజలందరికీ సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు.



# సావిత్రి బాయి సేవలు ఎనలేనివి: మంత్రి సవిత

**పెనుగొండ: జనవరి 11 (వార్తాప్రభ ప్రతినిధి)** బాల్య వివాహాలు, సతీ సహగమనానికి వ్యతిరేకంగా సావిత్రి బాయి పోరాటం చేశారంటూ మంత్రి సవిత కొనియాడారు. శనివారం గుంటూరు టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన సావిత్రి బాయి జయంత్యోత్సవంలో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్బంగా సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. మంత్రి మాట్లాడుతూ అట్టడుగు వర్గాలు, మహిళల విద్య కోసం సావిత్రి బాయి చేసిన సేవలు స్ఫూర్తిదాయకం అన్నారు.

# అలరించిన కామేశ్వరి శిష్య బృంద కూచిపూడి నృత్య ప్రదర్శన





**శేరిలింగంపల్లి,జనవరి 11 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో గాంధీ శిల్ప బజార్ సంక్రాంతి సంబరాలు సందర్బంగా సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం మేలచెరువు కామేశ్వరి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది.అడుగులు, జతులు,శివాష్టకం,కోలాటం, అష్టలక్ష్మి,పరులన్న మాట, ఇతడొక్కడే,కన్నడ జతిస్వరం మొదలైన అంశాలను కళ్యాణి, శ్రావణి,జెష్మిత,మోక్ష,సాత్విక, దీత్య, నమిత,మనోజ్ఞ,వార్షిత, వైష్ణవి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.నట్టువాంగం కామేశ్వరి,గాత్రం కౌశిక్ కళ్యాణ్,మ్రిదంగం చంద్రకాంత్,వయోలిన్ పై శివ కృష్ణ స్వరూప్,వేణువు పై వెంకటేష్,వీణ పై సుధాకర్ సహకరించారు.

# సంస్కృతాంధ్ర పండితుడు డా. కలవకొలను కాశీ విశ్వేశ్వర శర్మ శివైక్యం

**అనంతపురం, జనవరి 11 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలుగు, సంస్కృత భాషల్లో పండితుడైన డా. కలవకొలను కాశీ విశ్వేశ్వర శర్మ శనివారం శివైక్యం చెందారు. అనంతపురంలోని కె ఎస్ ఎన్ ప్రభుత్వ బాలికల డిగ్రీ కళాశాలలో సంస్కృత భాష అతిథి ఉపన్యాసకులుగా ఆయన పనిచేస్తున్నారు. గుంటూరు జిల్లా ఫిరంగిపురం లో 1967 ఫిబ్రవరి 2 న శర్మ జన్మించారు. ఎంఏ (తెలుగు), ఎంఏ (సంస్కృతం) పూర్తి చేశారు. సుందరకాండ అనే అంశంపై తెలుగులో పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి పురాణం ప్రాజెక్టుతో ఆయనకు అనుబంధం ఉంది. అష్టాదశ పురాణాల తెలుగు అనువాద కార్యక్రమంలో కీలక భూమిక పోషించారు. ఇందులో భాగంగా బ్రహ్మాండ పురాణం, స్కంద పురాణం, శివపురాణంలో 3200 శ్లోకాలను



సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించారు. అనంతపురంలోని శ్రీవాణి డిగ్రీ కాలేజీలో, సాయి విజ్ఞాన్ జూనియర్ కాలేజీ, పాఠశాలలో సంస్కృతం బోధిస్తున్నారు. దూరవిద్య ద్వారా సంస్కృత తరగతులను నిర్వహిస్తున్నారు. అలాగే శ్రీకృష్ణదేవరాయ ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కాలేజీ, ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ, ఎస్ వి డిగ్రీ కాలేజీ లలో సంస్కృత ఉపన్యాసకులుగా పనిచేశారు. సంస్కృత భారతి అనంతపురం జిల్లా కార్యదర్శిగా, పత్రాలయ సంస్కృత శిక్షకులుగా వ్యవహరించారు. బి ఎస్ సి మొదటి సంవత్సరం విద్యార్థులకు సంస్కృతం చంద్రమా, సంస్కృత ప్రశ్నోత్తరి రూపకర్తగా వ్యవహరించారు. కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం నవ సంస్కృత అధ్యయన కేంద్రంలో కేంద్రాధికారిగా పనిచేశారు. డాక్టర్ కలవకొలను కాశీ విశ్వేశ్వర శర్మ శివైక్యం చెందడం పట్ల తెలుగుభాషా వికాస ఉద్యమం జిల్లా సంయోజకులు,ఆకాశవాణి సీనియర్ వ్యాఖ్యాత డాక్టర్ జగర్లపూడి శ్యామసుందర శాస్త్రి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

# నియోజకవర్గం అభివృద్ధికి సహకరించండి

- డిప్యూటీ సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొర్రూర్ జనవరి 11 (వార్తా ప్రభ)** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం ను హైదరాబాద్ లోపాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ను శనివారం ఆయన అధికారిక నివాసంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాలకుర్తి నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అభివృద్ధి కి సహకరించాలని ఝాన్సీ రెడ్డి కోరారు. ఈ అంశంపై ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడం జరిగిందని ఆమె తెలిపారు.

# వడ్డె ఓబన్న పోరాటం.. భావితరాలకు స్ఫూర్తి మార్గం

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ, జనవరి 11 (వార్తాప్రభ ప్రతినిధి)**స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న పోరాటం చిరస్మరణీయమని, భావితరాలకు స్ఫూర్తి మార్గమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శనివారం వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి కలెక్టర్ లక్ష్మీశ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం, ప్రజా ప్రయోజనాల కోసం చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఓబన్న పోరాటానికి సముచిత గుర్తింపునిచ్చి, ఆయన స్ఫూర్తిని ముందుతరాలకు అందించాలనే గొప్ప లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వడ్డె ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వడ్డె ఓబన్న పేద రైతులు, గ్రామస్థుల హక్కులు కాపాడేందుకు, వారికి న్యాయం చేసేందుకు బ్రిటిష్ వారిపై పోరాటం చేశారన్నారు. ఓబన్న త్యాగాలను, సమాజానికి ఆయన చేసిన సేవలను గుర్తుంచుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని.. ఆయన అందించిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని, రాష్ట్రం, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, ఇన్‌ఛార్జ్ బీసీ సంక్షేమ అధికారి కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల అండదండలతో అక్రమ వెంచర్లు

- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వెంచర్లు... అడ్డగోలు అమ్మకాలు
- తొర్రూరు లోని సర్వి నగర్ వెంచర్ లో అమ్మకాలు
- నష్టపోతున్న కొనుగోలుదారులు
- అనుమతులు లేకుండా వెలుస్తున్న వెంచర్లు
- చూసి చూడనట్టు ఉంటున్న అధికారులు
- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి

**తొర్రూరు, జనవరి 11(వార్తా ప్రభ)** తొర్రూరు పట్టణ కేంద్రంలోనీ సర్వి నగర్ ఏరియాలో, మిషన్ కాకతీయ ఆఫీస్ పక్కన, ఖమ్మం రహదారి ఏరియాలో, రామకృష్ణ థియేటర్ వెనుక భాగంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతోంది. పట్టణ కేంద్రంలోని చుట్టుపక్కల ఖాళీ జాగా కనిపిస్తే చాలు రియల్ వ్యాపారులు అక్కడ పాగా వేసి ప్లాట్లుగా మార్చి అమ్మేస్తున్నారు. సామాన్య ప్రజలు రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడి డబ్బు కూడా పెట్టి ఏదైనా జాగా కొనుక్కుందాం అనే క్రమంలో రియాల్టర్లు వారికి ఆశ చూపి బోల్తా కొట్టిస్తున్నారు. వెంచర్లలో హద్దురాళ్లకు బదులు మొక్కలు నాటి సాగు భూమిగా చూపుతూ ప్లాట్లు విక్రయిస్తున్నారు. నిబంధనల మేరకు ల్యాండ్ కన్వర్షన్ కోసం ప్రభుత్వానికి కట్టాల్సిన ఫీజులు ఎగ్గొట్టేందుకు నయా దందాకు పాల్పడుతున్నారు. అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. మున్సిపాలిటీ పరిధి వెంచర్లో 10 శాతం భూమిని మున్సిపాలిటీ పేరిన రిజిస్ట్రేషన్ చేసి 33 ఫీట్ల రోడ్లను ఏర్పాటు చేయాలి... కానీ రియాల్టర్లు... అధికారులు, పాలకులకు ముడుపులు ముట్ట చెబుతూ నిబంధనలు పాటించడం లేదు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్ని అక్రమ వెంచర్లు ఉన్నాయో ఫాం ల్యాండ్ లు ఉన్నాయో అధికారులకు తెలియని పరిస్థితి నెలకొంది.

**గుంటల లెక్కన రిజిస్ట్రేషన్లు** నిబంధనల నుంచి తప్పించుకునేందుకు ప్లాట్లను గజాల్లో కాకుండా గుంటలో రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారు.రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వానికి ఫీజ్ ఎగ్గొడుతూ కొనుగోలుదారులను సైతం మోసం చేస్తున్నారు. భవిష్యత్తులో వారు ఇల్లు కట్టుకోవాలన్న, ఇతర నిర్మాణాలు చేసుకోవాలన్న, తిప్పలు తప్పవని స్థానికులు అంటున్నారు. తక్కువ రేటుకు వస్తుందని ఇప్పుడు ప్లాట్లు తీసుకుంటున్న వారు తర్వాత ఆర్థిక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. పట్టణ కేంద్రంలోని పలుచోట్ల వెంచర్లు ఉన్న కూడా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. వెంచర్లో ఉండవలసిన రోడ్లు, డ్రైనేజి, ఎలక్ట్రిక్ లైనింగ్ లేకుండా అమ్మేస్తున్నారు.



ఒక గుంటకు 121 గజాల చొప్పున లెక్కగడుతున్నారు. గుంటకు ఇంత అని రేటు కట్టి వ్యవసాయ భూమి కింద రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారు. నిజానికి కమర్షియల్ లేదా నివాస భూములను సబ రిజిస్టర్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయాలి. కానీ ఇక్కడ సాగు భూమి కింద అమ్ముతున్నట్టు చూపి తహసిల్దార్ కార్యాలయం లో రిజిస్ట్రేషన్ లు చేయిస్తున్నారు అనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మధ్యతరగతి ప్రజలే టార్గెట్ గా పెట్టుకొని డీటీసిపి అనుమతులు ఉన్నాయఅంటూ నమ్మిస్తూ ప్లాట్లను అంటగడుతున్నారు. తదనంతర కాలంలో ఫ్లాట్ లో కొనుగోలుదారులు ఇంటి నిర్మాణానికి ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందన్నారు.

**పుట్టగొడుగుల అక్రమ వెంచర్లు...చూసి చూడనట్టు వొదిలేస్తున్న అధికారులు** పట్టణ కేంద్రంలోని పలుచోట్ల వెంచర్లు వెలిసిన కూడా అధికారుల పర్యవేక్షణ లేక రియాల్టర్లు అక్రమ వెంచర్లు, ఫాం ల్యాండ్ లు ఏర్పాటు చేస్తూ డబ్బులు దండుకుంటున్నారు. ఒక్కదానికైనా డిటిసిపి అప్రూవల్, మున్సిపాలిటీ లే అవుట్ ఉన్న ఫ్లాట్లు లేవు. గుంటల్లో అమ్మితే అవేమీ లెక్కలోకి రావంటు కొనుగోలుదారులను మోసగిస్తున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్రమ వెంచర్లు ఫాం ల్యాండ్ రిజిస్ట్రేషన్ లను నిలిపివేసి సదరు భూములకు నిషేధిత జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలి అని స్థానికులు కోరుకుంటున్నారు.

**వెంచర్ కు ఉండాల్సిన నియమనిబంధనలు ఇవి** ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇష్టారీతిన వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. వెంచర్లు ఏర్పాటు చేసే స్థలంలో యజమానులు 40 ఫీట్ల వెడల్పు రోడ్లను నిర్మించాలి. రోడ్ల చివర్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను సిమెంట్, కాంక్రీటుతో నిర్మించాలి. కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసి, విద్యుత్ కనెక్షన్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలి. ప్లాట్లు కొనుగోలు చేసి ఇండ్లు నిర్మించుకొనే ప్రజలకు ఆహ్లాదం కోసం డీటీసీపీ నిబంధనలను అనుసరించి పార్కుకు స్థలం వదలాలి. అందులో సొంత ఖర్చులతో మొక్కలు నాటి అభివృద్ధి చేయాలి. దీని కోసం స్థానిక సంస్థలకు 10 శాతం స్థలం వెంచర్ యజమాని అప్పగించాల్సి ఉంటుంది. సదరు స్థలాన్ని మున్సిపాలిటీ పేరిట రిజిస్ట్రేషన్ చేయించాలి. ఈ ఏర్పాట్లు అన్ని చేశాక లే అవుట్ అనుమతులకు దరఖాస్తు చేయాలి. అధికారులు నిబంధనల మేరకు అభివృద్ధి జరిగిన పక్షంలో లే అవుట్ అనుమతులు మంజూరు చేస్తారు. లే అవుట్ అనుమతులకు నిర్ణీత ఫీజును ప్రభుత్వానికి చెల్లించాలి. ప్రస్తుతం తొర్రూరు పట్టణ కేంద్రంలోని సర్వి నగర్ ఏరియాలో,మిషన్ కాకతీయ ఆఫీస్ పక్కన ఖమ్మం రహదారి ఏరియాలో,రామకృష్ణ థియేటర్ వెనుక భాగంలో వెలిసిన వెంచర్లో ఎక్కడా పై నిబంధనలు అమలు కావడం లేదు. సామాన్యులకు ఆర్థిక భారాలు కలగడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది.

# వడ్డే ఓబన్న సేవలు చిరస్మరణీయం - ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు

● మైలవరం పట్టణంలో వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే





**మైలవరం,జనవరి 11 (వార్తాప్రభ) :** స్వాతంత్ర్య సమరయోధులు దివంగత నేత వడ్డే ఓబన్న సేవలు చిరస్మరణీయమని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు.మైలవరం పట్టణంలో వడ్డే ఓబన్న 218వ జయంతి వేడుకలు శనివారం సాయంత్రం ఘనం గా జరిగాయి.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా వడ్డే ఓబన్న నిలువెత్తు విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా కేక్ కట్ చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి వడ్డెర ఓబన్న జీవిత చరిత్ర పుస్తకాలను ఆవిష్కరించారు.మహోన్నత నేత వడ్డే ఓబన్న విగ్రహాన్ని మైలవరంలో నెలకొల్పటం పట్ల శాసనసభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ విగ్రహాన్ని నెలకొల్పడంలో భాగస్వామ్యం చేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు. మైలవరం నియోజకవర్గంలో మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడంలో తనను భాగస్వామ్యం చేయడం అదృష్ట మన్నారు.బ్రిటిష్ వారి బానిస పాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం వడ్డే ఓబన్న పోరాడి అమరుడ య్యారని అన్నారు.అలాంటి మహాను భావుల అడుగుజాడల్లోనే అందరం నడవాలని పిలుపునిచ్చారు.వడ్డెర రాజుల డిమాండ్లపై సానుకూలంగా స్పందించారు.వారు కష్టపడి పని చేసే క్రమంలో విద్యా, రాజకీయ పరంగా కొంత వెనుకబడి ఉన్నారని, అందరూ వడ్డెర రాజుల డిమాండ్లకు మద్దతుని వ్వాలని అన్నారు.వడ్డెర రాజుల సంఘం తరపున సీఎం చంద్రబాబు కి, ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కి సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితిష్ విగ్రహం ఏర్పాటు చేసే విషయంలో ప్రత్యేక చొరవ చూపారని లితీష్ కృతజ్ఞతలు తెలిపారు.కూటమి ప్రభుత్వం వడ్డె ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించడానికి ఉత్తర్వులు జారీ చేయడం పట్ల సంఘం నేతలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వడ్డే ఓబన్న వారసులు, ద్వారకా తిరుమల దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్తల మండలి సభ్యులు ఎస్వీఎన్ నివృత్తరావు, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) తదితరులు పాల్గొన్నారు.

# మినీ గోకులం పథకంతో పాడి రైతులకు ప్రయోజనం : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● రూరల్, నందివాడ మండలాల్లో మినీ గోకులం షెడ్డులను ప్రారంభించిన ఎమ్మెల్యే..

● గుడివాడ, నందివాడ మండలాల్లో రూ.1.50 కోట్లతో 66 గోకులం షెడ్లు నిర్మాణ దశల్లో..



**గుడివాడ,జనవరి 11 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో రైతాంగ అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని.. మినీ గోకులం పథకంతో పాడి రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ రూరల్ మండలం లింగవరం, నందివాడ మండలం చిన లింగాల గ్రామాల్లో మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్మాణం పూర్తి చేసుకున్న మినీ గోకులం షెడ్డులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం రాకతో రైతులకు మంచి రోజులు వచ్చాయన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంతో గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గుడివాడ మండలంలో 51, నందివాడ మండలంలో 15 మొత్తం రూ.1.50 కోట్లతో 66 గోకులం షెడ్డులు మంజూరు కాగా.. వాటిలో 99% పైగా గోకులం షెడ్డుల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని, అత్యధిక నిర్మాణాలు తుది దశకు చేరుకున్నాయని ఎమ్మెల్యే రాము వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ బిజెపి ఇంచార్జ్ దావులూరు సురేంద్రబాబు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళీ, టిడిపి నాయకులు చిరంజీవి రెడ్డి, మందపాటి గోపాల స్వామి, గాదిరెడ్డి చిన్నబాబు, గాదిరెడ్డి మనోహర్, తోట మురళీ, మళ్లీ రెడ్డి స్వామి బాబు, నర్సారెడ్డి, మార్క్ రాజ్, కాటూరి ఏసు పాదం, చొప్ప ర రవికుమార్, సిహెచ్. రామ్మోహన్, ఎండిఓ విష్ణు ప్రసాద్, ఏపిఓ దేవానంద్ రాజ్, నందివాడ మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసి రావు, మండల టిడిపి నాయకులు చాట్రగడ్డ రవి, రాధాకృష్ణ, సాల్మన్ రాజ్, కమలయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్న రాంబాబు, కొలకలేటి సతీష్, నీటి సంఘం ప్రెసిడెంట్ ఆత్కూరు వెంకటరమణ, పలకలేటి భవాని ప్రసాద్, మురళీ, ఉమా, ప్రదీప్, ఈఓపిఆర్డి భాష, టిఏ నాగేశ్వరరావు, ఈ.సి సుధాకర్ రెడ్డి, శోభన్ బాబు, గుడివాడ రూరల్ మరియు నందివాడ మండల సిబ్బంది, పంచాయతీ మరియు సచివాలయం ఉద్యోగులు, పెద్ద సంఖ్యలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వీర గాధ 4.0 లో నేషనల్ స్థాయిలో ఎంపికైన గౌతమ్ స్కూల్ విద్యార్థి




**గుడివాడ,జనవరి 11 (వార్తాప్రభ) :** పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులలో దేశభక్తిని పెంపొందిచే లక్ష్యంతో వీరగాథ 4. కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గ్యాలంట్రీ అవార్డ్ గ్రహీతులైన సైనిక వీరుల ధైర్య సాహసాలు, త్యాగాలు మరియు జీవితగాధలు నేటి విద్యార్థులకు పరిచయం చేయడానికి ఈ యొక్క వీరగాథ 4.0 ని నిర్వహించడం జరిగింది. వివిధ కేటగిరిలలో పాయిమ్ రైటింగ్, పేరాగ్రాఫ్ రైటింగ్, డ్రాయింగ్ మరియు పెయింటింగ్ నిర్వహించారు. ఈ కేటగిరిలలో పెయింటింగ్ విభాగంలో తమ స్కూల్ విద్యార్థిని శివ శరణ్యకి జాతీయ స్థాయిలో ఎంపికైందని స్కూల్ ప్రిన్సిపల్ పి.లక్ష్మి ప్రసాద్ తెలిపారు. దేశం మొత్తం మీద ఈ కేటగిరిలలో సూపర్ 100 విజేతలు ఎంపిక కాగా, అందులో ఆంధ్రప్రదేశ్ మొత్తం మీద ఇద్దరు విద్యార్థులు ఎంపిక కాగా అందులో తమ స్కూల్ విద్యార్థి ఉండటం గొప్ప గర్వకారణమని పేర్కొన్నారు. 26వ తేదీ రిపబ్లిక్ డే న జరగబోయే పెరేడ్ రక్షణశాఖ మంత్రి, విద్యాశాఖ మంత్రి చేతుల మీదుగా రూ.10,000లు బహుమతి మరియు అవార్డు అందజేయనున్నారు. ఈ విద్యార్థిని అలాగే డ్రాయింగ్ మాస్టర్ న్ని పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపల్స్ ఎం.సత్యారామ్, పి.లక్ష్మి ప్రసాద్, కె.జ్యోతి, ప్రశాంతి మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

# స్టేడియం క్రీడాకారుల ప్రతిభ అభినందనీయం

● యలవర్తి, కిలారపుల అభినందనలు





**గుడివాడ,జనవరి 11 (వార్తాప్రభ) :** మైలవరంలో నిర్వహించిన ఎన్టీఆర్ జిల్లా పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఎన్టీఆర్ స్టేడియం క్రీడాకారులు బంగారు, వెండి పతకాలను గెలుపొందడం అభినందనీయమని స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్ లు పేర్కొన్నారు. అన్న ఎన్టీఆర్ స్టేడియంను స్థాపించి ఈ ప్రాంతంలో క్రీడాభివృద్ధికి బంగారు బాటలు వేశారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్టీఆర్ స్టేడియం సేవలను వినియోగించుకోవాలని వారు కోరారు. శనివారం ఎన్టీఆర్ స్టేడియంలో పవర్ లిఫ్టింగ్ పథకాలు సాధించిన గుత్తికొండ లోహిత, వి. వీరనాగ అన, జి. సుభాషిణి, పి. సత్యదుర్గ, పెద్ది మధుకిరణ్, బోనెం అభిషేక్, టి. నరేంద్ర, మరో ఆరుగురు క్రీడాకారులు బహుమతులు సాధించారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన చెస్ పోటీల్లో స్టేడియం చదరంగ క్రీడాకారులు బంగారు పతకాలు గెలుపొందారు. మచిలీపట్నంలో జరిగిన పోటీల్లో సిహెచ్ జయప్రకాష్, బి. ప్రవల్లిక, ఎ. మణిశంకర్, బి.త్రినాధ్, ఎం.భాను, జి. రామచరణ్ లు స్టేడియం ప్రతిష్టను పెంచారు. అధే విదంగా సిల్వర్ మెడల్స్ ను గెలుపొందారు. జిమ్ కోచ్ మారెళ్ళ వెంకటేశ్వరరావు, చెస్ కోచ్‌లను స్టేడియం మేనేజర్ సత్యనారాయణ తదితరులు అభినందించారు.

# అగ్ని ప్రమాద బాధితులకు రెడ్ క్రాస్ చేయూత..



**గుడివాడ,జనవరి 11 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గం, గుడ్లవల్లేరు మండలం, కౌతవరం గ్రామంలో ఈరోజు (శనివారం) ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోల్పోయిన చాగంటిపాటి ఝాన్సీరాణి కుటుంబానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణాజిల్లా శాఖ సెక్రటరీ భవిరి శంకర్ నాథ్, రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ హరికృష్ణ లు బాధితులకు తాత్కాలిక నివాసం కొరకు టార్పాలిన్, వంట పాత్రలు సబ్బులు పేస్టులు వాటితో కూడిన హైజెనిక్ కిట్స్ దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వీఆర్వో వెంకన్న, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో గిగాగ్రిడ్ కంప్యూటర్ ఇంటర్నల్ ఫెస్ట్, సంక్రాంతి పండుగ సంబరాలు



**గుడివాడ,జనవరి 11 (వార్తాప్రభ) :** ఆదిత్య డిగ్రీ కళాశాల, గుడివాడ నందు జనవరి 11 వ తేదీన, గిగాగ్రిడ్ కంప్యూటర్ ఇంటర్నల్ ఫెస్ట్ మరియు సంక్రాంతి పండుగ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ పెనుగొండ శ్రీనివాసరావు అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ అవకాశాలు నిమిత్తం ఆదిత్య డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న టెక్నికల్ సబ్జెక్టు లో ట్రైనింగ్, విద్యార్థుల ప్రోత్సాహం కోసం నిర్వహిస్తున్న ఇంటర్నల్ ఫెస్టివల్ విద్యార్థుల నైపుణ్యాన్ని పెంచడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అని, ఇప్పటివరకు జరిగిన వివిధ రకాల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే ఇప్పటివరకూ వివిధ కంపెనీలో ఉద్యోగాలు సాధించిన వారిని అభినందించారు.

# పాడిపరిశ్రమల బలోపేతమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది

● పశుపోషకులకు 90 శాతం, జీవాలు, కోళ్ల పెంపకందారులకు 70 శాతం రాయితీ

● గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్





**గన్నవరం,జనవరి 11 (వార్తాప్రభ) :** పాడిపరిశ్రమల బలోపేతమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం మినీగోకులాల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో శనివారం బాపులపాడు మండలం అంపాపురం గ్రామంలో నిర్మించిన మూడు షెడ్లను, ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలో నిర్మించిన ఒక షెడ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 -19 మధ్య కాలంలో తెలుదేశం ప్రభుత్వం మినీ గోకులాలను ప్రారంభించిందని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం పాడి పరిశ్రమపై ప్రత్యేక దృష్టిపెట్టి... మినీ గోకులాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టిందన్నారు . పశుపోషకులకు 90 శాతం, జీవాలు, కోళ్ల పెంపకం దారులకు 70 శాతం రాయితీ ఇస్తున్నట్లు వెల్లడించారు. దింతో పాడి పరిశ్రమకు మళ్ళీ జీవం వస్తుందని యార్లగడ్డ వెంకట్రావ్ వెల్లడించారు. పాడి పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు క్షీరసాగర విప్లవం తీసుకువచ్చిన వ్యక్తి కాకాని వెంకట రత్నం కృష్ణాజిల్లా వాసి కావడం గర్వకారణం అన్నారు. ఆయన హయంలోనే పాలకేంద్రాలు ఏర్పాటయ్యాయని, కృష్ణా మిల్క్ యూనియన్ అవిర్భవించిదని యార్లగడ్డ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల యమ్.పి.డి.ఓ సత్యకుమార్, పి.ఆర్ ఎ.ఈ శ్రీనివాసరావు, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ సిబ్బంది ఎపిఓ వెన్నెల, ఈ.సి. నాగరాజు, టి.ఎ వినయ్, ఎఫ్.ఎ రవి, బాపులపాడు మండల ఎమ్.పి.డి.ఓ జోగేశ్వరరావు, ఎపిఓ అశోక్ కుమార్, పి.ఆర్.ఎఈ డి.జయరాజు, ఈసి నాగరాజు, టి.ఎ జగదీష్ .... నాయకులు చిరుమామిళ్ళ సూర్యనారాయణ ప్రసాద్ (సూర్యం), దయాల రాజేశ్వరరావు, గుండపనేని ఉమా వరప్రసాద్, మూల్పూరి సాయి కళ్యాణి, అట్లూరి రామ్ కిరణ్, సూరెడ్డి బెనర్జీ, ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, మేడేపల్లి రమ, మోదుగుమూడి సత్యనారాయణ, వేగిరెడ్డి పాపారావు, పుట్టా సురేష్, తాతినేని సృజన్ బాబు, నాగరాజు, కొండేటి వెంకటేశ్వరరావు, కుందేటి చంద్రశేఖర్, బోడపాటి రవికుమార్, చలసాని శ్రీనివాసరావు, కలపాల సూర్యనారాయణ, మొవ్వ వెంకటేశ్వరరావు, మాదాల శ్రీనివాసరావు, కొమ్మారెడ్డి రాజేష్, నక్కా ప్రసాద్, మొవ్వ వేణుగోపాల్, కొండపల్లి వెంకటేశ్వరరావు, యనమదల శ్రీనివాసరావు, కొల్లూరి చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



**పెడన,జనవరి 11 (వార్తాప్రభ) :** సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు తెలుగు వారి యొక్క సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దం సంక్రాంతి సంబరాలను పెడన మున్సిపల్ చైర్మన్ కటకం నాగ కుమారి అన్నారు సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల సంక్రాంతి సంబరాలు శనివారం పెడన దేవాంగుల కళ్యాణ మండపంలో ఘనంగా ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చైర్మన్ కటకం నాగ కుమారి మాట్లాడుతూ తెలుగు వారందరూ సాంప్రదాయబద్ధంగా జరుపుకునే సంక్రాంతి పండుగను సహాయ ఫౌండేషన్ మరిన్ని కార్యక్రమాలు జోడించి ప్రజల యొక్క అభినందనలు పొందుతుందని అన్నారు లీగల్ సెల్ చైర్మన్ న్యాయవాది లంక శెట్టి బాలాజీ మాట్లాడుతూ 8 సంవత్సరాలలో 1700 సేవా కార్యక్రమాలు నిర్వహించి సహాయ ఫౌండేషన్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిందని అన్నారు కోడిపందాలు పేకాట జోదం కు దూరంగా డాన్సులు ముగ్గుల పోటీలు పాటలు పోటీలు పెట్టి జిల్లాలో ఔత్సాహిక యువతీ యువకులను ప్రోత్సహించడం సహాయ ఫౌండేషన్ చేస్తున్న మంచి కార్యక్రమం అని అన్నారు మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ మాట్లాడుతూ సహాయ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలలో ప్రతిరోజు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల బంధువులకు 15 రూపాయలకే భోజనం అందించడం ఆదర్శప్రాయం అన్నారు ఎందరో కళాకారులను ఒకే వేదిక మీదకు తీసుకువచ్చి వారిని ప్రోత్సహించటం సంక్రాంతి సందర్భంగా గౌరవించడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల వారిని ఎంపిక చేసి గాజులు సాంబయ్య నాయుడు సహాయ సహకారాలతో బహుమతి ప్రధాన కార్యక్రమం కూడా 13వ తారీఖున మార్కెట్ యార్డ్ లో ఇవ్వడం జరుగుతుందని చైర్మన్ ఉస్మాన్ భాష అన్నారు ఈ కార్యక్రమంలో మహిళా విభాగం చైర్మన్ వెంకటేశ్వరమ్మ మామిడి ప్రసాద్ మట్ట రాధాకృష్ణ పలువురు కళాకారులు పాల్గొన్నారు డాన్స్ ప్రోగ్రాం లో జిల్లాలో వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు 252 మంది తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు

# కార్మికులకు దుప్పట్లు, మిఠాయిలు పంపిణి చేసిన ఆర్.కే.



**గుడివాడ,జనవరి 11 (వార్తాప్రభ) :** సంక్రాంతి పండుగ పురష్కరించుకుని బిజెపి పట్టణా అధ్యక్షుడు డా.మాచర్ల రామకృష్ణ (ఆర్.కె) ఎన్టిఆర్ స్టేడియంలో పనిచేసే 25మంది కార్మికులకు దుప్పట్లులు, మిఠాయిలు పంపిణి చేశారు. శనివారం స్థానిక ఎన్టిఆర్ స్టేడియంలో జరిగిన కార్మికులకు దుప్పట్లు, స్వీట్లు పంపిణి కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ మన తెలుగు రాష్ట్రాల్లో అతి ముఖ్యమైన పండుగ సంక్రాంతి పండుగన్నారు. మనతో పాటు పొరుగువారు కూడా సంతోషంగా ఉండాలని ఆలోచనతో ఆర్‌కె గత 5సం॥లుగా కార్మికులకు నూతన వస్త్రాలు అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోనం గోపిక, చిన్న, గానుగాల రాజా తదితరులు, పాల్గొన్నారు.

# సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ



**గుడివాడ,జనవరి 11 (వార్తాప్రభ) :** సంక్రాంతి పండుగ సెలవుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలు, కళాశాలలపై చర్యలు తీసుకోవాలని వాటి గుర్తింపు రద్దు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ కృష్ణా జిల్లా కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా విద్యాశాఖాధికారి పి వి జె. రామారావు, ఇంటర్ మీడియేట్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 10వ తారీఖు నుండి 19వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ఇచ్చిందని, కానీ కొన్ని కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ ఆదేశాలు తొంగలోకి తొక్కి ఇష్టానుసారంగా ప్రత్యేక తరగతుల పేరుతో తరగతులు నిర్వహిస్తున్నాయన్నారు. ప్రత్యేక తరగతులకు హాజరు కానీ విద్యార్థిని విద్యార్థులపై ఆ యొక్క యాజమాన్యాలు ఫైన్ విధిస్తామని హాల్ టికెట్లు ఇవ్వబోమని బెదిరిస్తున్నాయని ఆరోపించారు. దీనిపై విద్యాశాఖ అధికారులు విచారణ నిర్వహించి బెదిరిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈ. ప్రేమ్ కుమార్, ఎస్.సమరం మచిలీపట్నం మండల కార్యదర్శి ప్రదీప్ కమిటీ సభ్యులు జైకర్, భాసీం తదితరులు ఉన్నారు..

# వికాస్ రెయిన్‌బో స్కూల్‌లో సంక్రాతి సంబరాలు..







**గుడివాడ,జనవరి 11 (వార్తాప్రభ) :** సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం స్థానిక వికాస్ రెయిన్‌బో స్కూల్‌లో సాంప్రదాయక ఆటల పోటీలు నిర్వహించారు. ఈ స్కూల్‌లో విద్యార్థులు రంగు రంగుల రంగువల్లులు, సంక్రాంతి పాటలు పాడి, భోగి మంటలు, గంగిరెద్దుల సన్నాయి, కోడి పందాలు, వాయిద్యాలు, ముత్యాల ముగ్గులు, గుమ్మడిపూలు, గొబ్బిళ్ళు, చిన్నారుల ఆనందోత్సాహాలు, చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణల మధ్య పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ పి.రామచంద్రశేఖర్, ఉపాధ్యాయులు & విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**In the Court of**
**The IInd Addl. Civil Judge**
**(Senior Division) At Vijayawada**
E.P. No. 68/2024
In
O.S. No. 759/2017

Between :-
Vutukuri Suseela ... DHR
And
1). Kantheti Krishna Veni, W/o. Srinivasa Rao, R/o. D.No. 8-55, Indira Nagar-2, Lalithayya Colony, Yanamalakuduru Village, Penamaluru Mandal, Krishna Dist.
2). Gunturu Padmavathi, W/o. Ramu, R/o. D.No. 5-62-11A, 6th Line, 19th Cross Road, Brodipet, Gunturu.
3). Nutakki Leelavathi, W/o. Anjaneyulu, R/o. D.No. 7/963, Guraja Village, Mudinepalli Mandal, Krishna Dist.
... J.DRs 1 to 3

పై నెంబరు E.P. లో యిందలి DHR ది. 12-12-2017వ తేదీన Pass కాబడిన Lokadalat Award ప్రకారం E.P. షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని Register చేయమని పలుమార్లు మిమ్మల్ని కోరియుండగా అందులకు మీరు రాని కారణంగా పై తెలిపిన Court నందు పై తెలిపిన E.P. ని Regular Sale Deed Register కొరకు యిందలి JDR 1 to 3లు అయిన మీపై దాఖలు చేసి యున్నారు. యిట్టిస్థితిలో పై నెంబరు E.P. ది.06-02-2025వ తేదినకు వాయిదా అయి వున్నది. కావున మీకు తెలియ చేయుటమైనది. కావున మీరు పై తెలిపిన Court యందు ది. 06-02-2025వ తేదీ ఉదయం 10-30 గంటలకు ప్రత్యక్షముగా గాని లేక Advocate గారి ద్వారా కాని హాజరు కాగలరు. లేనిచో మీకు పరోక్షమున తీర్మానించబడును.

**వాయిదా తేది : 06-02-2025**
(పై కోర్టు వారి అనుమతితో)
ఇట్లు
**O. Srinivasa Rao**
Advocate
Vijayawada.
11-1-2025

**మహారాజశ్రీ గౌరవ 12వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో, విజయవాడ**
O.S. No. 277/2014

Between :-
పిళ్ళా గోపాలకృష్ణ పాత్రుడు ... పిటీషనర్/వాది
మరియు
దాసిన నారాయణరావు ... రెస్పాండెంట్/ప్రతివాది టు

**1. ప్రతివాది నెం. 6 :**
దాసిన వెంకటేష్, తండ్రి : లేటు నారాయణరావు, హిందువు, వయస్సు : 35 సం.లు, డోర్ నెం. 9-3-57రు, వేణుగోపాల స్వామి గుడి ఎదురు, బ్రాహ్మణ వీధి, కొత్తపేట, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా.

**2. ప్రతివాది నెం. 7 :**
దుర్గా రాణి, తండ్రి : లేటు నారాయణరావు, హిందువు, వయస్సు : 32 సం.లు, డోర్ నెం. 9-3-57రు, వేణుగోపాల స్వామి గుడి ఎదురు, బ్రాహ్మణ వీధి, కొత్తపేట, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా.

పై నెంబరు దావా నందు వాది మిమ్ములను ప్రతివాదులు నెం. 6 & 7 గా చేర్చమని కోరుతూ పిటీషన్ దాఖలు చేసి యున్నారు. అయితే సదరు దావా నందు మీ హాజరు నిమిత్తం మీకు ఎన్నిపర్యాయములు కోర్టు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఇవ్వడం జరిగినది. కావున మీరు ది. 24-01-2025వ తేదీ ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయముగా గాని, మీ అడ్వకేటు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియచేసుకొనవలసి యున్నది. లేనిచో మీ పరోక్షమున పై దావాను తీర్మానం చేయబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

**వాయిదా తేది : 24-01-2025**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
ఇట్లు
**శిష్ట్లా రాంప్రసాద్**
న్యాయవాది & నోటరీ
మ్యూజియం రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ-520002.
సెల్ : 94407 38144
11-01-2025

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188